# శాస్త్రీయ దృక్పథంతోనే సమాజ పురోగతి

## సిరికొండ ఎంఇఓ పి.రాములు

### సత్యశోధక్ పాఠశాలలో 'శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శన-2026 ప్రారంభం.




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం(నేటిశుభోదయ)ఫిబ్రవరి 28.: శాస్త్రీయ దృక్పథంతోనే సమాజ పురోగతి సాధ్యమని, ప్రశ్నించే మనసే ప్రగతికి తొలి మెట్టు అని సిరికొండ మండల విద్యాధికారి పి. రాములు పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28 సందర్భంగా సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన 'శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శన-2026' కార్యక్రమాన్ని ఎంఇఓ పి.రాములు, పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.నర్సయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ పి.రాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత పెంపొందించడం విద్యాసంస్థల ప్రధాన బాధ్యత అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో సమస్యలను శాస్త్రీయంగ విశ్లేషించి పరిష్కార మార్గలు కనుగొనగల సామర్థ్యం యువతలో పెంపొందలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు వారి ప్రతిభ, సృజనత్మకతకు నిదర్శనమని ప్రశంసించారు. ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ అన్వేషణ స్పూర్తి విద్యార్థి జీవితానికి దిశా నిర్దేశం చేస్తుందని, విజ్ఞాన శాస్త్రం వ్యక్తిగత వికాసానికి మాత్రమే కాకుండ సమాజ శ్రేయస్సుకు కూడా పునాది అని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు వారి ప్రతిభ, సృజనాత్మకతకు నిదర్శనమని ప్రశంసించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు, పునరుత్పాదక శక్తి నమూనాలు, వ్యవసాయ ఆధారిత సాధనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఆవిష్కరణలు మరియు జ్ఞాన ముగ్గులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాసం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వేసవిలో నీటి కష్టాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టిన సర్పంచ్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 28.: భీముగల్ మండలం పిప్రీ గ్రామ తండ వాసులకు రానున్న వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా సర్పంచ్ అరిగెల జనార్ధన్ ముందుచూపుతో వ్యవహరించారు. తండాలో నీటి సమస్యను ముందే గుర్తించి, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో కొత్త బోరును తవ్వించారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి 28.: సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ పనులు స్థానికులకు సౌకర్యం కల్పించనున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజు, సర్పంచ్ వనితనర్సింగ్, ఉపసర్పంచ్ రాము, కిసాన్ కేతు అధ్యక్షులు నర్సారెడ్డి, జె.నర్సారెడ్డి, మాజీ ఎంపిటిసి బమ్మన సురేందర్, గంగారెడ్డి, శ్రీను, రాజేందర్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తవ్వకాలు జెసిబి,ట్రాక్టర్ పట్టివేత



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం(నేటిశుభోదయ)ఫిబ్రవరి 28.: సిరికొండ మండలం గడ్కోల్ గ్రామ పరిధిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్న ఒక జెసిబి మరియు ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. వాహనాలను సీజ్ చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించబడినవి. సిరికొండ శ్రీ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రభుత్వ అనుమతులు లేకుండ వాగులు మరియు ఇతర ప్రదేశాలలో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేయడం చట్ట విరుద్ధం. ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడును అని ఎస్ఐ జె. రామకృష్ణ తెలిపారు.

# శివ సాయి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్‌గల్ పట్టణం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 28.: భీమ్‌గల్ పట్టణంలోని శ్రీ శివసాయి మల్టీ స్పెషల్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ సాయికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బాపూజీనగర్ కాలనీ మక్కా మసీదులో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ సాయికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉపవాస దీక్ష పాటిస్తూ ఉండే ముస్లింలకు ఇఫ్తార్ పార్టీ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ముస్లిం హిందూ అని తేడ లేకుండ అన్ని మతాలను గౌరవిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణ, హాఫిజ్ మోసిన్, అలాం, అదన్, లాల మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చింతల్ బ్రాంచ్ లో సైన్స్ ఎక్స్పో




హైదరాబాద్, చింతల్ :: **(నేటి శుభోదయ):** శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చింతల్ బ్రాంచ్ లో జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28 సందర్భంగా శనివారం సైన్స్ ఎక్స్పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రవీందర్(ఎం.బి.బి.ఎస్, డి సి హెచ్ ) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ రవీందర్ సైన్స్ ఎక్స్పో ను ప్రారంభించి జ్యోతి ప్రజ్వలనం చేశారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ,నమూనాలను సందర్శించి వాటిని తయారు చేసిన విధానాలను వాటి వల్ల ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన 50 కి పైగా వర్కింగ్ మోడల్స్ ను సందర్శించారు. ప్రదర్శనలు: 50 కి పైగా వర్కింగ్ మోడల్స్ మరియు ఇంటరాక్టివ్ డిస్ప్లేలు అంశాలు: ఇంధన వనరులు, రోబోటిక్ పర్యావరణ పరిరక్షణ, స్మార్ట్ సిటీ మరియు సైన్స్ ప్రయోగాలు ప్రత్యేకతలు: డ్రోన్లు, వాటర్ ప్యూరిఫైయర్లు, అగ్నిపర్వతాలు, ఇరిగేషన్ మరియు నాసా ప్రదర్శనలుఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు తయారుచేసిన నమూనాల ద్వారా వారిలోని ప్రతిభను గుర్తించడానికి చైతన్య విద్యాసంస్థలు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ వెంకట శివ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను నమూనాల ద్వారా చూపించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి ఏ.జీ.ఎం శివరామకృష్ణ ,ఆర్.ఐ పద్మజ , అకాడమిక్ కోఆర్డినేటర్స్ మురళీకృష్ణ మరియు వెంకట శివ , ఏ.వో శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత రెడ్డి ,పాఠశాల అకాడమిక్ డీన్ సైదులు, అసిస్టెంట్ డీన్ సురేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ అంజలీదేవి ,ప్రైమరీ ఇంచార్జ్ లావణ్య ,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# గిరిజన గ్రామాల అభివృద్ధికి అందరం కలిసి నడుద్దాం

## సంత్ సేవలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగిద్దాం, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్‌గల్ పట్టణం(నేటి శుభోదయ)ఫిబ్రవరి 28.: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా సౌత్ సేవలాల్ జయంతి ఉత్సవలు నిర్వహించాలని ఉద్దేశంతో బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం రహత్ నగర్ గ్రామంలో శుక్రవారం బంజార ఆరధ్య ధైర్యం సంత్ శ్రీ సేవలాలు మహారాజ్ 287వ జయంతి సందర్భంగా భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవలాల్ ఆ జన్మ బ్రహ్మచారిగా ఉండి లంబాడీల అభివృద్ధి కొరకు సుమారు500 తండాలను తిరుగుతూ తండాలోని గిరిజన సోదరులను అభివృద్ధికి కృషి చేశారు అన్నారు. సేవలాల్ చేసిన కృషికి ఒక్కరోజు కాదు వారం రోజుల పాటు పార్టీలకు అతీతంగా జరుపుకోవలని అన్నారు. నియోజకవర్గ కమిటీ ఏర్పాటు చేయలని తన వంతుగా 50 వేల రూపాయలు ఇస్తామని తెలిపారు. మన ప్రాంత నాయకులు రాష్ట్ర పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా గిరిజన నాయకులు అందరూ కలిసి ప్రణాళికతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవలని అన్నారు. వచ్చే సంవత్సరం 5000 మందితో వారం రోజులపాటు ఈ కార్యక్రమాన్ని జరపాలని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికై ఇంటిగ్రేటెడ్ స్కూల్ కావాలని కోరితే మహేష్ కుమార్ గౌడ్ మంజూరు చేశారు. 200కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని స్థాపించడానికి ముందుకెళ్తున్నం అన్నారు. సేవలాల్ మహారాజ్ ఉత్సవలు జరుగుతున్నప్పుడు ప్రాంత అభివృద్ధి జరుగుతున్నప్పుడు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలి. ఏ ప్రాంతంలో ఏ సమస్యలు ఉన్న తీర్చడానికి ముందుకు వస్తాం అని తెలిపారు. మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పంట పొలాల్లో కరెంట్ బిల్లు మాఫీ చేస్తే మన సీఎం రేవంత్ రెడ్డి ఇండ్లలో కరెంటు మాఫీ చేశారు. అన్నారు. త్వరలోనే కొత్త పింఛన్లు ప్రారంభించి 4000 రూపాయలు ఇస్తాం అన్నారు. కార్యక్రమంలో చిన్నారులు సంస్కృతి కార్యక్రమలు చేయడంతో నాయకులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ సేవలాల్, వీడిసి అధ్యక్షుడు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ రాజునాయక్ సోషల్ మీడియ వారియర్ మోహన్ నాయక్, రాజిరెడ్డి, విజేందర్, రవి నాయక్, రాములు నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, బంజార నియోజకవర్గ అధ్యక్షులు శర్మ నాయక్, మండల్ నాయకులు తుకాజి, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్ సంగ్య నాయక్, పర్స అనంతరావు, మాజీ కౌన్సిలర్ లింగం నాయక్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ భీమ్‌గల్ మున్సిపల్ చైర్మన్ బొదిరే నాగమణిస్వామి, వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, బంజారా జిల్లా అధ్యక్షులు చంద్రు నాయక్, డిటిడబ్ల్యూఓ రాఘవరావు, కుకునూరు గ్రామ సర్పంచ్ భూమారెడ్డి, తహసిల్దార్ మొహమ్మద్ షబ్బీర్, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ అమూల్య, బంజార సర్పంచులు లకావత్ శేఖర్, దేవన్ పల్లి, రాజారెడ్డి, లలిత తిరుపతి కొత్త తండా, పూజ అజయ్ దేవక్కపేట్, మోతిలాల్ కరేపల్లి, జనార్ధన్ పిప్రి, అశోక్ పల్లికొండ, సికింద్రాపూర్, తాళ్లపల్లి సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, బంజార నాయకులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# "యాష్" తో చావటం ఖాయం

## దీర్ఘకాలిక వ్యాధులకు సిద్ధంగా ఉన్న 'పేట' ప్రజలు

## పంచాయతీ ఆఫీస్ పక్కనే బ్రిక్స్ ఫ్యాక్టరీ

## కళాశాల విద్యార్థులపై ప్రభావం పడే అవకాశం

ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల కేంద్రంలో ఇటుకల ఫ్యాక్టరీలో "యాస్" దుమారం లేపుతుంది, మండల కేంద్రంలో ప్రధాన రహదారికి కూత వేటు దూరంలో ఉన్న బ్రిక్స్ తయారీ కోసం ఉపయోగించే యాస్ స్థానిక ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నిత్యావసర ప్రణాళిక భాగమైన గృహ నిర్మాణానికి గోడలు కట్టే దానికి ఇటుకలు అత్యవసరమైనప్పటికీ వాటిని ఉపయోగించే తీరు సరైన పద్ధతి లేక, మండల కేంద్రంలో ఉన్న ప్రజలతోపాటు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగే విద్యార్థులు సైతం దీర్ఘకాలిక వ్యాధులకు సిద్ధంగా ఉన్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

### అనుమతులు ఉన్నాయా...! లేదా...!

బుడిబుడి అడుగులతో జిల్లా విభజన అనంతరం నూతనంగా ఏర్పడిన తొలి మున్సిపాలిటీ ఏ ప్రాంతమైన అశ్వరావుపేటలో అధికారులు పరిశీలన చేయకపోవడం, అనేక సార్లు స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం, తీరు చూస్తుంటే పలువురికి ఆలోచించదగ్గ విషయంగా మారుతుంది.



### బ్రిక్స్ ఫ్యాక్టరీకి అనుమతులు ఎవరు ఇచ్చారు

ప్రస్తుత సమాజంలో నూటికి 90 శాతం ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టాను రాజ్యాంగా నడుస్తున్న సందర్భాలే ఉన్నాయి. విద్యార్థులపై ప్రభావిత ప్రాంతమైన స్థానికంగా గ్రామ సమీపానికి ప్రారంభ పూరితమైన బ్రిక్స్ ఫ్యాక్టరీకి నిజంగా అనుమతులు ఉన్నాయా అన్న వాస్తవాలు చీకట్లో వెలుతురు వలె మిణుక్కు మిణుక్కు మంటున్న సందర్భాలు అశ్వరావుపేట మండలంలో గణనీయంగానే ఉన్నాయి.

### వైద్యుల సలహాలు

పర్యావరణ అనంతరం కొంత కాలుష్య నివారణ కారణంగా దెబ్బతిన్నప్పటికీ ఫ్లై యాష్ (ఇటుకల్లో ఉపయోగించే బూడిద) ముక్కులో నుంచి, గుండెలోకి ప్రవహించితే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే అవకాశం పూర్తి స్థాయిలోనే ఉందని అనుభవజ్ఞులైన వైద్యులు చెప్పుకొస్తున్నారు. యాష్ ప్రభావం చిన్నపిల్లల్లో ఎక్కువగా అత్యుత్సాహం చూపిస్తుందని పరిసర ప్రాంత ప్రజలు తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచన లిస్తున్నారు.

### విద్యార్థులు జాగ్రత్త.....!

మనిషి జీవనాధారంలో విద్య ఎంతో ప్రాధానమైనప్పటికీ అలాంటి ప్రాథమిక విద్యను అభ్యసించి ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలనే లక్ష్యంతో వచ్చే విద్యార్థులు ఫ్లైయస్ దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడితే మరణం ఖాయమని పలువు అనుభవజ్ఞులు చర్చించుకుంటున్నారు. మునుముందు ఇలాంటి ఫ్లై యాష్ ఫ్యాక్టరీలే పునరావృత్తమైతే కళాశాలను పూర్తిస్థాయిలో మూసివేసి కళాశాలను కూడా ఫ్లై యాస్ ఫ్యాక్టరీగానే మార్చుకోవాల్సి వస్తుందని పలువురు హర్షదానం వ్యక్తం చేస్తున్నారు.

### తల్లిదండ్రుల్లో మొదలవుతున్న గుబులు

తమ పిల్లలు విద్యనభ్యసించే కళాశాల పక్కన ఇటుకల ఫ్యాక్టరీ నుంచి భారీగా బూడిద వెలుబాడుతుండటంతో తమ పిల్లలు ఎక్కడ రోగాల వారిని పడతారు అని, వారి భవిష్యత్ ఎక్కడ అర్ధంతరంగానే ఆగిపోతుందని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పర్యటించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# "మేమేమైనా టెర్రరిస్టులమా సార్..?"

## ఖమ్మం వెలుగుమట్లలో ఈటెల ముందు భోరుమన్న భూదాన బాధితులు

## గుండెల్ని పిండేస్తున్న గూడు చెదిరిన పేదల ఆక్రందనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వెలుగుమట్ల, ఒకప్పుడు పేదల ఆశలకు, కలలకు సాక్ష్యంగా నిలిచిన ఆ ప్రాంతం, ఇప్పుడు కన్నీటి సంద్రంగా మారింది. రెక్కలు ముక్కలు చేసుకుని, పైసా పైసా కూడబెట్టి కట్టుకున్న ఇళ్లు కళ్లెదుటే నేలమట్టం అవుతుంటే ఆ పేదలు గుండెలు పగిలేలా రోదించారు. తమకు జరిగిన అన్యాయాన్ని, అధికారుల అమానుషత్వాన్ని బీజేపీ జాతీయ నాయకులు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముందు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ చెప్పుకున్నారు. వెలుగుమట్ల భూదాన భూముల బాధితులను పరామర్శించడానికి వెళ్లిన ఈటెల రాజేందర్ కుడుపుకోతను, అక్కడ నెలకొన్న హృదయ విదారక దృశ్యాలను చూసి చలించిపోయారు.

### "శత్రువుల మీద దాడి చేసినట్లు 4000 మంది పోలీసులతో వచ్చారు"



"పొద్దు పొద్దున్నే నాలుగు వేల మంది పోలీసు బలగాలను, మున్సిపాలిటీ వాళ్ళను, రెవెన్యూ వాళ్ళను వేసుకుని వచ్చారు సార్. మేమేమైనా టెర్రరిస్టులమా? దేశద్రోహులమా? ఎందుకు సార్ మా మీద ఇంత దౌర్జన్యం? కనీసం రెండు గంటల సమయం అడిగినా ఇవ్వలేదు. ఇంట్లోని వస్తువులు, కనీసం గ్యాస్ బండలు, పిల్లల పుస్తకాలు కూడా తీసుకోనివ్వకుండా ఇళ్లను కూల్చేశారు. " అంటూ మహిళలు ఈటెల ముందు భోరుమన్నారు. గర్భవతులు, చిన్న పిల్లలు నాలుగు రోజులుగా చెట్ల కిందే నిద్రపోతున్నారని, చీకట్లోనే బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

### "రూ.28 లక్షలు అప్పు చేసి ఇల్లు కట్టుకున్నా, అంతా మట్టిలో కలిసిపోయింది"

ఒక తండ్రి తన గోడును వెళ్లబోసుకున్న తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టిస్తుంది. "నాకు ఇద్దరు పిల్లలు సార్, ఒకరు డిగ్రీ, ఒకరు పీజీ చదువుతున్నారు. నాకున్న పది లక్షలు, భార్య నాలుగు లక్షల బంగారం అమ్మి, మరో 14 లక్షలు అప్పు తెచ్చి మొత్తం 28 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకున్నాను సార్. ఇప్పుడు ఆ ఇల్లు మట్టి దిబ్బ అయింది. నేను ఆ అప్పులు ఎలా తీర్చాలి? నా పిల్లలను ఎలా చదివించుకోవాలి?" అంటూ ఆ తండ్రి పడుతున్న ఆవేదన వర్ణనాతీతం.

### హైకోర్టు స్టేటస్ కో ఉన్నా కూల్చేశారు

బాధితులు చట్టపరంగా తమకున్న హక్కులను కూడా అధికారులు కాలరాశారని ఆరోపిస్తున్నారు. "గత 8 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాము. మాకు ఇంటి నంబర్లు ఇచ్చారు, పన్నులు కడుతున్నాము. అన్నింటికీ మించి హైకోర్టు నుండి 6 ఆర్డర్లు ఉన్నాయి, 'స్టేటస్ కో' (ఎలా ఉన్నది అలానే ఉంచాలి) అని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా కలెక్టర్, అధికారులు ఖాతరు చేయలేదు. హైకోర్టును గౌరవించని వాళ్లు ఇక మాకు ఎక్కడ న్యాయం చేస్తారు సార్?" అని ఒక విద్యావంతురాలైన బాధితురాలు ప్రశ్నించడం అధికారుల తీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది.

### 'రియల్ ఎస్టేట్ మాఫియా కోసమే మా ఇళ్ల కూల్చివేత"

ఈ కూల్చివేతల వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. "ఇది భూదాన భూమి కాదు సార్, ఇదంతా ఒక రియల్ ఎస్టేట్ కుట్ర. స్థానిక నాయకులు (కొంతమంది పేర్లు ప్రస్తావిస్తూ) ఇక్కడ 100 కోట్ల రూపాయల విలువైన విల్లాలు కట్టుకోవడానికి, 62 ఎకరాల ఈ భూమిని కబ్జా చేయడానికి పేదలమైన మా పొట్ట కొట్టారు. పెద్దోళ్ల ఫామ్ హౌస్ లు అక్రమంగా ఉన్నా కూల్చరు, కానీ 50 రూపాయల గజం కొనుక్కుని గుడిసెలు వేసుకున్న మా ఇళ్లు మాత్రం కూల్చేస్తారా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### ఎం పి ఈటెల రాజేందర్ భరోసా



బాధితులు రాత్రికి రాత్రే కప్పుకోవడానికి వేసుకున్న ప్లాస్టిక్ కవర్లు, కూలిపోయిన రేకుల షెడ్లను ఈటెల రాజేందర్ స్వయంగా పరిశీలించారు. కన్నీరు పెట్టుకుంటున్న వృద్ధులను, మహిళలను ఓదార్చారు. "చంటి పిల్లలు, గర్భిణీ స్త్రీలు అనే కనికరం లేకుండా, కనీసం బట్టలు, బియ్యం తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు వ్యవహరించిన తీరు అమానుషం" అని ఆయన మండిపడ్డారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయ పోరాటం చేస్తామని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు,గల్లా సత్యానారాయణ ,నాయకులు శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, వీరవల్లి రాజేష్, కుమిలి శ్రీనివాస్, ఏలూరి నాగేశ్వర రావు,రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి,మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే బ్రోచర్ ఆవిష్కరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని స్థానిక విద్యాసంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్లో రెండు రాష్ట్రాల కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకి సంబంధించి బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఈ టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు తెలుగు రాష్ట్రాల కరాటే ఛాంపియన్ షిప్ వచ్చేనెల 15వ తారీకు బైపాస్ రోడ్ ఎంబి గార్డెన్స్ నందు జరుగుతుందని, దీనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొనబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలలోని కరాటే విద్యార్థులతో పాటు మిగిలిన పాఠశాల యొక్క విద్యార్థులు కూడా పాల్గొని విజేతగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, పాఠశాల కరాటే కోచ్ వీరన్న, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వెలుగుమట్ల బాధితులకు బీఆర్ఎస్ సహాయ చర్యలు

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల రెవిన్యూ గ్రామంలో భూధాన్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసె వాసులకు బీఆర్ఎస్ పార్టీ ద్వారా సహాయ కార్యక్రమాలు ప్రతి రోజు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పునరావాస కేంద్రాలైన అంబేద్కర్ భవన్, టిటిడిసి కేంద్రాల్లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో శనివారం బాధితులకు అందజేశారు. ప్రభుత్వం తమ గుడిసెలు తొలగించి, పునరావాస కేంద్రాలకు తరలించి తమకు మంచినీళ్లు భోజనాలు కూడా అందించడం లేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని స్థితిలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బాధితులే స్వయంగా మెసేజ్ లు పంపిస్తున్నారు. కేటీఆర్ ఆదేశం మేరకు ఎంపీ రవిచంద్ర ము...



# షైన్ ఇండియా స్కూల్ లో ఘనంగా సైన్స్ డే వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం రాపర్తినగర్ లోని షైన్ ఇండియా స్కూల్ లో ఫిబ్రవరి 28 శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సైన్స్ ఎక్స్పో ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం కాంతారావు, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఎక్స్పో లు పిల్లలలో అంతర్గతంగా దాగివున్న నైపుణ్యాలను, సృజనత్మాకత ను పెంపోందిస్థాయని తద్వారా వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుంది అని పేర్కొన్నారు. పాఠశాల లో చదువుతున్న 335 మంది విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్ట్ లను ప్రదర్శించి వాటి ప్రధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్, కరెస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రాజెక్ట్ లను సందర్శించి రేటింగ్ ఇవ్వడం జరిగింది.



# ప్రపంచంలో అద్భుతమైన ఆవిష్కరణ 'రామన్ ఎఫెక్ట్'

## విజ్ఞాన్ లో జాతీయ సైన్స్ దినోత్సవం



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి. రామన్ ప్రకటించిన 'రామన్ ఎఫెక్ట్' అను అద్భుతమైన ఆవిష్కరణకు నోబుల్ బహుమతి లభించిందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లోని విజ్ఞాన్ విద్యాసంస్థలో శనివారం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28వ తేదీన ప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర్ వెంకట రామన్ తన అద్భుతమైన ఆవిష్కరణ 'రామన్ ఎఫెక్ట్ ' ను ప్రకటించినందున ప్రతి సంవత్సరం ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవం గా జరుపుకోవాలని 1986లో భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. భౌతిక శాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ ఎంతో ప్రసిద్ధి చెందిందని , కాంతి పారదర్శక మాధ్యమంగుండా ప్రయాణిస్తున్నప్పుడు తన తరంగధైర్ఘ్యాన్ని ఎలా మార్చుకుంటుందో రామన్ నిరూపించారని పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులలో అవగాహనను కల్పించి వారిని శాస్త్రీయ పరిశోధనల వైపు ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం ఉపకరిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల్లో సైన్స్ ప్రదర్శనలు, చర్చలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన తదితర కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తారని తెలియజేశారు. విద్యాసంస్థ కరెస్పాండెంట్ మరియు సైన్స్ ఉపాధ్యాయులు జి వి.నర్సయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ ప్రయోగశాలలకే పరిమితం కాదని ఇది మనిషి మెదడులో వెలగాల్సిన విజ్ఞాన జ్యోతి అని పేర్కొంటూ విద్యాలయాలు 'సమాధానం' ఇవ్వడం కంటే 'ప్రశ్నించడం' నేర్పించాలని, విశ్వవిద్యాలయాలు ఆవిష్కరణలకు ఊపిరి పోసే కేంద్రాలు కావాలని అభిలషించారు. 'విజ్ఞాన్' ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన అజ్ఞాన తెరలు తొలగించి జ్ఞాన వెలుగులు పరిఢవిల్లాలని, దీనికై విద్యాలయాలు ప్రాథమిక దశ నుండే తమ పిల్లల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని పేర్కొంటూ ' సముద్రం నీలి రంగులో ఎందుకు ఉంటుంది ' అనే ప్రశ్న నోబుల్ బహుమతి పొందటానికి కారణం అయిందని, ప్రశ్నించేతత్త్వం, హేతుబద్ధ ఆలోచనలతో నేటి పిల్లలే రేపటి శాస్త్రవేత్తలు కాగలరని అభిప్రాయపడ్డారు.

# సమాజంలో దర్జీల సేవలను గుర్తించే రోజు 'టైలర్స్ డే'



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన ప్రపంచ టైలర్స్ డే ను జరుపుకుంటారని, ఈరోజున సమాజంలో దర్జీలు పోషిస్తున్న పాత్రను, వారి నైపుణ్యాన్ని, శ్రమను, వారు వస్త్రపరిశ్రమకు అందిస్తున్న సేవలను గుర్తించి గౌరవిస్తామని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ ఈ పత్రికాప్రతినిధికి తెలిపారు . ఆధునిక కుట్టుమిషన్ ను కనిపెట్టిన అమెరికన్ ఆవిష్కర్త 'విలియం ఎలియాస్ హోవే' జన్మదినం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఈరోజును టైలర్స్ డే గా జరుపుకుంటామని వివరిస్తూ అతను ఒక కాటన్ మిల్ లో పనిచేసేవారని, తన భార్య చేతితో బట్టలుకుడుతూ పడే కష్టాన్ని చూసి పనిని సులభతరం చేయడానికి 1845లో లాక్ స్టిచ్ అనే కుట్టుయంత్రాన్ని కనిపెట్టి వస్త్ర పరిశ్రమలో ఆయన విప్లవాత్మక మార్పులు తెచ్చారని అన్నారు. టైలర్ అనే పదం ఫ్రెంచ్ భాషలోని 'టైల్లర్' ( కత్తిరించటం ) అనే పదం నుండి ఉద్భవించిందని తెలుపుతూ ప్రసిద్ధ అమెరికన్ రచయిత మార్క్ ట్వైన్ "మనిషిని బట్టి బట్టలకు కాదు.. బట్టలను బట్టి మనిషికి గౌరవం పెరుగుతుంది" అన్న మాటలను నిజంచేస్తూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది టైలర్లు ఆధునిక సమాజానికి అందిస్తున్న సేవలను అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గడ్డ బస్వాపూర్ గ్రామం లో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

## చిన్నంబావి తహసిల్దార్ శ్రీనివాస్
## చిన్నంబావి ఎస్ ఐ ఏ. నాగరాజు
## కొప్పునూరు హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి
## చిన్నంబావి ఎంపీఓ రామస్వామి



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని గడ్డ బస్వాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలోని రచ్చకట్ట దగ్గర మండల తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పౌరహక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ – గ్రామంలో ఇప్పటికి ఎవరైనా అంటరానితనం పాటించినా, కులం పేరుతో దూషించిన, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి పాటించిన మాకు గాని, సమీపంలోని పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తే తగిన శిక్షలు ఉంటాయన్నారు. అనంతరం ఎస్.ఐ నాగరాజు మాట్లాడుతూ – అంటరానితనం ఎవరైనా పాటిస్తే ఏయే సెక్షన్స్ క్రింద ఏయే శిక్షలు ఉంటాయో వివరించి చెప్పారు. అలాగే, గ్రామంలో ఎవరైనా బాల్య వివాహాలు చేసినా కఠిన శిక్షలు తీసుకుంటామన్నారు. ఆయన పనిచేసిన వివిధ పోలీస్ స్టేషన్లలో తీసుకున్న చర్యల గురించి చెప్పారు. అనంతరం కొప్పునూర్ ఇంచార్జి వసతి గృహ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ –మనం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నా కూడా నడిచే బాటలో మాత్రం ఆశించిన మార్పు రావడం లేదు. ఈ మధ్యనే నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామశీలో అభం, శుభం తెలియని రెండు నెలల పసిపాప మరణానికి కారణం ఈ కుల వివక్షనే కారణం. ఇట్టి అమానవీయ ఘటనలు భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పునూర్ ఇంచార్జి ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎం.పి.ఓ రామస్వామి, ఎస్ఐ నాగరాజు, ఆర్.ఐ రాములు, గ్రామ సీనియర్ నాయకులు చిదంబర్ రెడ్డి, సర్పంచ్ మల్లకల్, ఉప సర్పంచ్ బీసన్న, అంగన్వాడీ టీచర్ వేణమ్మ, జిపిఓ రాజు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, గ్రామ దళిత ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

- కూటమి వచ్చిన ఈ 20 మాసాల్లోనే 57వేల కోట్లను పేదల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు నిధులు ఖర్చు చేశాం
- ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే తరహాలోనే ప్రతి నెల 1న పేదలకు పెన్షన్లు
- సెలవు ఉంటే ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం లో అవ్వ ,తాతలకు పెన్షన్లు
- వైసిపి ప్రభుత్వ హయాంలో ఏనాడైనా ఒక్కరోజు ముందుగా పెన్షన్ ఇచ్చిన చరిత్ర ఉందా?
- పుట్టపర్తి మున్సిపాలిటీలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: పేదల సామాజిక భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి



ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పేదలకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది అందులో భాగంగా విజయవాడలో శాసనసభ సమావేశాల్లోను, క్రీడల్లోనూ విరామం లేకుండా పాల్గొని విజయవాడ నుంచి రోడ్డు మార్గాన అనంతపురం కు వాహనంలో రావడం వల్ల కొంత అస్వస్థతకు గురయ్యారు. దీంతో చివరి నిమిషంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు కాలేక పోయారు. దీంతో శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 20 మాసాల్లోనే పేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీకి రూ.57 వేల కోట్లకు పైగా డబ్బులు ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెల సామాజిక పెన్షన్ల కోసం 62 76,322 మందికి మొత్తం 2725.79 కోట్లు పెన్షన్ల కోసం ప్రభుత్వం వెచ్చిస్తోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తారీఖున ఇచ్చే వేతనాల తరహాలోనే ఆదివారం సెలవు అయినప్పటికీ ఒక్కరోజు ముందుగానే పేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను క్రమం తప్పకుండా అందిస్తోందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఏనాడైనా ఒక్కరోజు ముందుగా పెన్షన్లు ఇచ్చిన చరిత్ర ఉందా అని వైసీపీ నేతలను మాజీమంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని అభివర్ణించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ లోని పెద్ద కమ్మవారిపల్లి ,మున్సిపల్ కార్యాలయం ,కర్ణాటక నాగేపల్లి ,రాయలవారిపల్లి, ఎనుములవారిపల్లి, బ్రాహ్మణపల్లి ,బీడుపల్లి, బీడు పల్లి తండా, బడే నాయక్ తండా , జగరాజుపల్లి గ్రామాల్లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేపట్టారు. పెద్ద కమ్మ వారిపల్లి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి టీడీపీ నేతలు ఘన స్వాగతం. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డికి పెద్ద కమ్మవారిపల్లి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇటీవల కుమార్తెకు వివాహం చేసిన గోవిందప్ప ఇంటికి వెళ్లి నూతన వధూవరులు నిఖిల్ వెడ్స్ తరుణ్ లను మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీర్వదించారు. అలాగే మాదినేని రామ్మోహన్ ,ధరణి నివాసాలకు వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట డిజిటల్ ఆన్ లైన్ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి



పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మెప్మా వారి ఆధ్వర్యంలో రూ.3 లక్షల తో శ్రీసాయి యశోద స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజిటల్ ఆన్ లైన్ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు ఈ డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో డిజిటల్ సేవలు కొనసాగుతాయని వీటిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ కూటమి పార్టీల నాయకులు పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి టిడిపి నాయకులు గంగాధర్ నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ వెంకట రాముడు, టిడిపి యువ నాయకుడు సురేష్ , కౌన్సిలర్లు కోళ్ల రమణ, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి పార్టీల నాయకులు సురేష్ చౌదరి ,కృష్ణ ప్రసాద్,మురళీ, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ మానవ ప్రగతికి మూలం





ఖమ్మం, నేటి శుభోదయ ::: సైన్స్ మానవ ప్రగతికి మూలమని, శాస్త్రీయమైన ఆలోచనల సమాహారమని ఉస్మానియా విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ ప్రొఫెసర్ పి.జలపతి అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల కెమిస్ట్రీ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన హేండ్స్ఆన్ క్రోమోటోగ్రఫి అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు రాష్ట్రస్థాయి వర్క్ షాప్ లో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు.సైన్స్ అజ్ఞానమనే చీకటి ని తొలగించి జ్ఞానమనే వెలుగునిస్తుందని తెలిపారు.అనేక సాంకేతికలు చుట్టు ముట్టినసందర్భంలో మనమున్నామని అన్నారు.రసాయనశాస్త్రంలో క్రొమటోగ్రఫీ వలన బహళ ఉపయోగాల గురించి విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఆహార పదార్థాలనలలోని రంగులను , రక్తంలో విషపదార్థాలను గుర్తించడం, ప్రయోగశాలల్లో మిశ్రమాలను వేరు చేయడం, ఫార్మాస్యూటికల్ రంగంలో ఫార్ములాలవరకు క్రొమోటోగ్రఫి ఉపయుక్తమని తెలిపారు. ప్రిన్సిపాల్ జాకిరుల్లా మాట్లాడుతూ ప్రస్తుతం సైన్స్ సాంకేతికతల యుగం నడుస్తున్నదని, డిగ్రీ స్థాయి నుంచే పరిశోధనాత్మక దృష్టితో విద్యార్థులు ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి, డాక్టర్ సి.హెచ్ . శ్రీనివాస్ , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రమాసత్యవతి, కెమిస్ట్రీ విభాగాధిపతి,వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ జి.వీరన్న , ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ చందాసుధాకర్ , విభాగ అధ్యాపకులు డాక్టర్ మౌలానాకరీం, సలీంపాషా, డాక్టర్ ఉదయలక్ష్మి,పి.రామచందరరావు, డాక్టర్ సుజిత్ రెడ్డి, వివిధ కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. చివరగా సర్టిఫికెట్లను అందజేశారు.



# రెడ్ క్రాస్ సొసైటీ కి ఎంపీ 2 లక్షల విరాళం




ఏలూరు, నేటి శుభోదయ ::: లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవ చేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ కి అందరూ అండగా నివాల్సిన అవసరం ఉందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు రెడ్ క్రాస్ సంస్థ భవనంలో రెండవ అంతస్తు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు విభాగం చైర్మన్ ఎంబిఎస్వీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ పాల్గొన్నారు. రోగులకు అవసరమైన రక్త సేకరణలో, ప్రకృతి విపత్తుల సమయంలో సంస్థ అందిస్తున్న సేవలను ఎంపీ ప్రశంసించారు. ఈ సందర్భంగా తన తల్లి విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రెడ్ క్రాస్ సంస్థకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ 2 లక్షల విరాళం అందించడం జరిగింది.



# గ్రామీణ స్థాయి నుండే ఆరోగ్య వ్యవస్థను నిత్యం పర్యవేక్షించాలి

## కల్తీ పాలు మృతులకు 50 లక్షలు పరిహారం ఇవ్వాలి
## సీపీఐ జాతీయ నేత డాక్టర్ కంకణాల నారాయణ
## రాజమండ్రి కిమ్స్ ఆసుపత్రిలో భాదితులను పరామర్శించిన సీపీఐ బృందం



రాజమండ్రి, నేటి శుభోదయ ::: గ్రామీణ స్థాయి నుండి ఆరోగ్య వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించి ప్రతిష్ట పరచాలని అప్పుడే అత్యవసర ప్రమాదాలను నివారించవచ్చని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కంకణాల నారాయణ తెలిపారు. శనివారం ఉదయం రాజమండ్రిలో ఇటీవల కల్తీ పాల వల్ల ప్రమాద సందర్భంగా కిమ్స్ ఆస్పత్రిలో జాయిన్ అయినా బాధితులు వద్దకు వెళ్లి పరామర్శించారు. అనంతరం ఈ ఘటనపై విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన కల్తీపాల విషయం ప్రజలు ఆరోగ్య సమస్యలు వచ్చి ఆస్పత్రిలో జాయిన్ అవుతే 19వ తేదీ వరకు ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోలేదని ఆయన అన్నారు. జిల్లా వైద్యశాఖ నిర్లక్ష్యం తీవ్రంగా కనబడుతుందని ఆయన పేర్కొన్నారు. కనీసం ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేని కారణంగానే ప్రైవేటు ఆసుపత్రులకు వస్తున్నారని పాలకులు కూడా కార్పొరేట్ ఆసుపత్రిలను ప్రోత్సహిస్తున్నారని నారాయణ తెలిపారు. ఏ ప్రభుత్వమైనా గ్రామీణ ప్రాంతాల నుండి ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరిస్తే ఇటువంటి ఘటనలు జరగవని ఆయన మరోసారి గుర్తు చేశారు. కల్తీ పాల సంఘటనలో మరణించిన వారికి రూ 50 లక్షలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన 10 లక్షలు సరిపోదని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారూ, డాక్టర్స్ తో మాట్లాడి ప్రమాద తీవ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సత్తిబాబు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రసాద్, కాకినాడ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# కరుణగిరిలో ఆధ్యాత్మిక వైభవం

## రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరైన భక్తులు

## అలరిస్తున్న ఆధ్యాత్మిక కళారూపాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కరుణగిరిలో జరుగుతున్న కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలలో శనివారం ఆధ్యాత్మిక వైభవం వెల్లి విరిసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ మహోత్సవాలలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతర్జాతీయ ప్రసంగీకులు మంగళగిరి డివైన్ మెర్సీ సెంటర్ ఫాదర్ జై సన్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు పాల్గొని పునీతులయ్యారు. దేవుని మహిమను ప్రతి ఒక్కరూ తెలుసుకొని విశ్వాసంతో భక్తిశ్రద్ధలతో మెలగాలని ఫాదర్ జై సన్ కోరారు.





సమాజంలో ప్రేమ, ఆప్యాయతలు, శాంతి, సమాధానం లభ్యం కావడానికి ఏసుప్రభు చూపిన మార్గం అందరికీ శిరోధార్యం అని తెలిపారు. మానవునిగా జన్మించిన కరుణామయుడు ఎన్నో శ్రమలను అనుభవించి సర్వ మానవాళి పాపాలను సిలువ ద్వారా మోసి జనులందరికీ విముక్తి కలిగించారని తెలిపారు. అనంతరం మేత్రాసన వికార్ జనరల్ ఫాదర్ తప్పేట శౌరి , కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జాన్నేష్ లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కరుణగిరి లో నిర్వహించిన మరియ మాత స్వరూపంతో ప్రదక్షణ విశేషంగా ఆకట్టుకుంది. రాత్రి వసంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బుర్రకథ ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద రోగులకు ఆర్థిక భరోసా

## - మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



నంద్యాల, నేటి శుభోదయ ::: ముఖ్యమంత్రి సహాయానిధి పేద రోగులకు ఆర్థిక భరోసా నిస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. కర్నూలు నగరంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి బాధితులకు అందజేశారు. నంద్యాల మండలం పొన్నాపురం గ్రామానికి చెందిన సింగవరం ఎల్లస్వామికి రూ. 1,05,343 లక్షలు, నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన రామాంజనేయులుకు రూ. 51,778 వేలు, పగిద్యాల మండలం లక్ష్మా పురం గ్రామానికి చెందిన ఎల్. శివలక్షమ్మ కు రూ. 58,000 వేలు, పాణ్యం మండలం నెరవాడ గ్రామానికి చెందిన జి. లక్ష్మిదేవికి రూ. 68,916 వేలు, బండి ఆత్మకూరు మండలం పెద్ద దేవళాపురం గ్రామానికి చెందిన పి. వెంకటజోష్ణ కు రూ. 30,095 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న బాధితులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రెయినీ స్టార్స్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం ఖమ్మం నగరంలోని సహకారనగర్ లో కల బ్రెయినీ స్టార్స్ స్కూల్ సైన్స్ ఎక్స్పో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాధిక (హార్టికల్చర్ ఆఫీసర్ -- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్), విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ ప్రాజెక్టులను సందర్శించి, వారి సృజనాత్మకతను అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ జైనుల్ పాషా మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. శైలజా, సునీత, నాగమణి, నీలిమ, నగీన, ప్రశాంతి, మాధవి, తల్లిదండ్రులు, అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. చివరిగా పాఠశాల యాజమాన్యం, టీచర్స్ రాధిక ను శాలువ తో సన్మానించడం జరిగింది.



# లారీ యూనియన్ నేతలను అభినందించిన

## మార్కర్ యూనియన్ నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మునిసిపాలిటి పరిధిలో గల కోదాడ క్రాస్ రోడ్ పాలేరు నియోజకవర్గ లారీ యూనియన్ ఆఫీస్ ప్రారంభ కార్యక్రమానికి ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారులు నరేంద్ర, గౌరవ అధ్యక్షులు ఉపేంద్ర , ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో కోదాడ క్రాస్ రోడ్డు పాలేరు నియోజకవర్గం లారీ ఆఫీస్ ఓపెనింగ్ వెళ్లడం జరిగింది . లారీ ఆఫీస్ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది . ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ తరపు నుంచి ఎప్పుడు సాయ సహకారాలు అందిస్తామని మీరు కూడా అదే విధంగా సహాయ సహకారాలు అందించాలని అందరం కలిసి మెలిసిగా ఉందామని కిషన్ కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పాషా, వైస్ ప్రెసిడెంట్ వన్ గిరి, వైస్ ప్రెసిడెంట్ భద్రం, సెక్రటరీ జానీ, ట్రెజరర్ సైదులు, జాయింట్ సెక్రెటరీ నరసరావు, మరో జాయింట్ సెక్రెటరీ హనుమంతు, ఈసీ మెంబర్స్ వెంకటేష్, వడ్లకొండ శీను, దిలీప్, శ్రీకాంత్, ఫయాజ్ , సీతారాం, చిట్టి బాబు, రఘు తదితరులు పాల్గొన్నారు. సభ్యులు అదే విధంగా కోదాడ క్రాస్ రోడ్డు లారీ యూనియన్ ఆఫీసులో పాలకవర్గ సభ్యులు మార్కర్ యూనియన్ అధ్యక్షులు కిషన్ ని, సెక్రటరీ జానీ ని ఘనంగా సన్మానించారు.



# ఎస్వీయం లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస నగర్ లోని ఎస్ వి యం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహ భరితంగా శనివారం నిర్వహించారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ "రామన్ ఎఫెక్ట్స్" కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం" వికసిత్ భారత్ కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే ఇతివృత్తంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఓంశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, జిజ్ఞాసను పెంపొందించడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సైన్స్ అనేది కేవలం పుస్తకాల్లో చదివే విషయం కాదని, అది నిత్య జీవితంలో ఒక భాగం అని ఉద్ఘాటించారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు,ప్ర...







# అస్తమిస్తున్న మావోయిస్టు ఉద్యమం

హైదరాబాద్, అమరావతి , నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, " నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: భారతదేశంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా-మావోయిస్టు ( సిపిఐ-మావోయిస్టు) ఉద్యమం ఒకప్పుడు దేశంలోని "అతిపెద్ద అంతర్గత భద్రతా ముప్పు"గా పేర్కొనబడిన ఈ ఉద్యమం, ఇప్పుడు చారిత్రాత్మక మలుపు దశకు చేరుకుంది. 2026 ఫిబ్రవరి 22న, సిపిఐ -మావోయిస్టు ప్రధాన కార్యదర్శి, వ్యూహకర్త, సెంట్రల్ మిలిటరీ కమిషన్ ( సిఎంసి ) అధిపతి అయిన తిప్పరితిరుపతి అలియాస్ దేవుజీ అలియాస్ దేవోజ్ సంజీవ్ అలియాస్ చేతన్ అలియాస్ రమేష్ అలియాస్ కుమ్మా అలియాస్ శంకర్ అలియాస్ శేషు అలియాస్ జగన్ అలియాస్ సుదర్శన్ అలియాస్ దేవన్న (60) తెలుగాణ పోలీసులకు లొంగిపోయాడు. అతని లొంగుబాటు దశాబ్దాలుగా ఈ తిరుగుబాటు ఎదుర్కొన్న అత్యంత ముఖ్యమైన వెనుకడుగులలో ఒకటిగా భావించబడుతోంది. వివిధ నివేదికల ప్రకారం, దేవుజీ, సంగ్రామ్ లతో సహా మరో 21 మంది కేడర్లు కూడా తెలుగాణ పోలీసుల స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో ( ఎస్ ఐ బి ) ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. దేవుజీ లొంగుబాటు కేవలం వ్యూహాత్మక పరాజయం మాత్రమే కాదు. అది ఉద్యమం, కేంద్రీయ నాడీవ్యవస్థ కూలిపోయినట్లుగా సూచిస్తుంది. కేంద్రహోం మంత్రిత్వ శాఖ మార్చి 31 నాటికి వామపక్ష తీవ్రవాదాన్ని ( ఎల్ డబ్ల్యూ ఈ ) నిర్మూలించాలని నిర్ణయించిన గడువుకు కొద్ది వారాల ముందు జరిగిన ఈ పరిణామం, దశాబ్దాలుగా సాగుతున్న ఘర్షణలో కీలక మార్పును సూచిస్తోంది. దేవుజీ లొంగుబాటు సిపిఐ -మావోయిస్టు సంస్థాగత నిర్మాణానికి తీవ్రమైన దెబ్బగా భావించబడు తోంది. 2025 మే 21న భద్రతా దళాలు ( ఎస్ ఎఫ్ ఎస్ ) నిర్వహించిన పెద్ద ఆపరేషన్లో మరణించిన సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు తరువాత నాయకత్వాన్ని చేపట్టిన దేవుజీ, సైనిక వ్యూహాలు మరియు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ( పి ఎల్ జి ఏ ) కార్యకలాపాలలో కీలక పాత్ర పోషించాడు. అధికారుల అంచనా ప్రకారం, దేవుజీ వైదొలగడం నిషేధిత సంస్థ కమాండ్ సమన్వయానికి "చావు దెబ్బ"గా మారింది.దేవ్ జి స్థాయి నాయకుడు పట్టుబడటం లేదా లెసిగిపోవడం అరుదైన విషయం. ఇది బస్తర్, అబుజ్ మాడ్ , సమీప అటవీ ప్రాంతాలలోగెరిల్లా కార్యకలాపాలను కొనసాగించడంలో మావోయిస్టు ఉన్నత నాయకత్వం క్రమంగా అసమర్థంగా మారుతున్నదని సూచిస్తోంది. భద్రతా దళాల నిరంతర ఒత్తిడి కారణంగా కొత్త సభ్యుల నియామకం, కేడర్లను నిలుపుకోవడం, ఆయుధ నిల్వలను నిర్వహించడం మరింత కష్టమవుతోంది. దేవుజీ లొంగుబాటు, ముఖ్యంగా తెలంగాణ- చత్తీస్గఢ్ సరిహద్దులోని కర్రెగుట్ట కొండల్లో భద్రతా దళాలు నిర్వహించిన సమన్వయ ఆపరేషన్ల తరువాత జరిగింది. ఈ ఆపరేషన్లలో మావోయిస్టుల కార్యాచరణ స్థావరాలు ధ్వంసమయ్యాయని, పిలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు. నాయకత్వ వర్గాలను లక్ష్యంగా చేసుకుని కమ్యూనికేషన్ వ్యవస్థలను దెబ్బతీసినట్లు అధికారులు తెలిపారు. బలప్రయోగ హెచ్చరికలతో పాటు సామాజిక-ఆర్థిక ప్రోత్సాహకాలను కలిపిన ప్రభుత్వ విధానం గత రెండు సంవత్సరాల్లో వరుస లొంగుబాట్లకు దారితీసింది. ఈ పథకాల ద్వారా వందలాది మావోయిస్టు నాయకులు, కేడర్లు ఇప్పటికే "జనజీవనస్రవంతిలోతిరిగి చేరారు " అని అధికారులు చెబుతున్నారు. దేవుజీ లొంగుబాటు, మిగిలిన మావోయిస్టు కేడర్లు కూడా లొంగిపోయే ప్రేరకంగా మారవచ్చు. నైతికత, సంస్థాగత ఐక్యత క్షీణించడంతో, ఆయుధ పోరాటాన్ని కొనసాగించాలా అనే అంశంపై పార్టీలో విభేదాలు కూడా తలెత్తే అవకాశముంది. అయితే కొంతమంది కఠినవాదులు చివరి వరకు పోరాడే అవకాశమూ ఉంది. అందువల్ల సంఘటిత తిరుగుబాటు పూర్తిగా ముగిసిందని ప్రకటించడం ఇప్పుడే తగదు. నాయకత్వ నష్టాలున్నప్పటికీ, ముఖ్యంగా దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఇంకా సాయుధ కేడర్ల సమూహాలు ఉన్నాయి. తిరుగుబాటుకు కారణమైన నిర్మాణాత్మక సమస్యలకు పరిష్కారం లభించకపోతే, కార్యాచరణ బలం తగ్గినా సిద్ధాంతపరమైన ఆకర్షణ కొనసాగవచ్చు. దేవుజీ లొంగుబాటు భారతదేశం మావోయిస్టు తిరుగుబాటుపై సాగిస్తున్న దీర్ఘకాల పోరాటంలో ఒక వ్యూహాత్మక మలుపుగా నిలుస్తోంది, నిరంతర భద్రతా ఒత్తిడి, పునరావాస ప్రోత్సాహకాలు,సి పి ఐ-మావోయిస్టు సంస్థలో పెరుగుతున్న బలహీనతల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. అయితే ఇదే తిరుగుబాటు ముగింపు అని ప్రకటించడం అర్ధ సత్యమే అవుతుంది. నాయకత్వ ఖాళీలు మరియు వరుస లొంగుబాట్లు కార్యకలాప సామర్థ్యాన్ని తగ్గించినప్పటికీ, ఘర్షణకు మూలమైన నిర్మాణాత్మక కారణాలు, విస్తరించి ఉన్న కేడర్ నెట్వర్కులు, మరియు ప్రభావిత ప్రాంతాల సామాజిక-ఆర్థిక సవాళ్లు భవిష్యత్ పరిస్థితిని నిర్ణయించే ప్రధానఅంశాలుగామిగులుతాయనడంలో సందేహం లేదని భావిద్దాం.

# మోడీ పాలనలో దేశానికి ప్రమాదం

**ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే బాధ్యత కమ్యూనిస్టులదే**

**కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది**

**దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తోనూ ప్రమాదం**

**ఖమ్మం బోసు బొమ్మ సెంటర్లో యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ బహిరంగ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**

**యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా త్రీ టౌన్ లో రెడ్ షర్ట్స్ అండ్ శారీస్ ధరించి 'యర్రా' కవాత్**




ఖమ?మం, నేటి శుభోదయ ::: మోడీ పాలనలో దేశానికి ప్రమాదం ఏర్పడిందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ప్రమాదం



ఏర్పడింది అని తెలిపారు. మహిళలు, దళితులు, మైనార్టీల పరిస్థితి ప్రమాదకర స్థితికి చేరిందన్నారు. దేశం ఇన్ని ప్రమాదాల మధ్య నలుగుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టులు ప్రజల మధ్యన పనిచేస్తూ ప్రజలను మేల్కొల్పాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పని చేసే వారే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. అటువంటి వారిలో ఒకరు యర్రా శ్రీకాంత్ అని చెప్పారు. శ్రీకాంత్ స్ఫూర్తితో ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ బహిరంగ సభకు రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దివాళా తీయిస్తోందని అన్నారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి దిగుమతి సుంకం లేకుండా అమెరికా నుంచి వివిధ పంట ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో రీచార్జీ చేయకపోతే కరెంటు కట్ అవుతుందని హెచ్చరించారు.

### ప్రజా జీవనంలో అన్ని పార్శ్వాలను కమ్యూనిస్టులు స్పృశించాలి

కమ్యూనిస్టులపై నమ్మకం కుదరాలంటే ప్రజా జీవనంలోని అన్ని పార్శ్వాలను స్పృశించాలని రాఘవులు సూచించారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ ప్రజల మనస్సులో చిరస్థాయిగా మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. బూర్జువా పార్టీలు రకరకాల రూపాల్లో ప్రజలను ఆకర్షిస్తాయని, కులమత భావాలను రెచ్చగొట్టడమే కాకుండా అవసరమైతే మోడీ లాగా దౌర్జన్యాలకు దిగైనా ప్రజలను తమ మార్గంలోకి తెచ్చుకుంటాయని చెప్పారు. కమ్యూనిస్టులు ప్రజల్లో ఉండి ఇటువంటి వాటిని తిప్పి కొట్టాలని, ప్రజా మార్గం పట్టాలని పిలుపునిచ్చారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.

### దేశానికి ట్రంప్ ప్రమాదం

దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో ప్రమాదం పొంచి ఉందని రాఘవులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి దిగుమతి సుంకం లేకుండా పంట ఉత్పత్తులను దేశంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కోడి కాళ్లు, సోయాబీన్, మొక్కజొన్నలు, పాల ఉత్పత్తులు, మిర్చి, పసుపు తదితర అమెరికా పంట ఉత్పత్తులను దేశం దిగుమతి చేసుకోవడం ద్వారా పౌల్ట్రీ, డెయిరీ రంగాలు దివాళా తీస్తాయన్నారు. 38 శాతం గా ఉన్న పాడి రైతులతో పాటు కౌలు రైతులు తీవ్రంగా దెబ్బతింటారని హెచ్చరించారు.

### 24న 'ఉపాధి' చట్టం రద్దుకు వ్యతిరేకంగా ర్యాలీ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దును వ్యతిరేకిస్తూ మార్చి 24న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించనున్నట్లు రాఘవులు తెలిపారు. దేశంలో వైషమ్యాలు సృష్టించే కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాంటి పోరాటాలను నిర్మించారు కాబట్టే శ్రీకాంత్ చిరస్మరణీయునిగా నిలిచారని అన్నారు.

### సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే పేదలకు ఇండ్ల పట్టాలు

సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే ఖమ్మంలోని 6,670 మంది పేదలకు ఇండ్ల పట్టాలు వచ్చాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోరాటంలో శ్రీకాంత్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. త్రీ టౌన్ పరిరక్షణ కమిటీకి నేతృత్వం వహించారని, ప్రజా ఉద్యమాల కోసం నిరంతరం తపించారని అన్నారు. భూదాన్ భూముల్లో పదేండ్లుగా పేదలు ఉంటుంటే ఏమి చేశారని? ఇప్పుడు ఇండ్లను కూల్చడం ఏంటి అని ప్రశ్నించారు. శ్రీకాంత్ వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్న నేత అని కొనియాడారు. బోసు బొమ్మ సెంటర్ భవిష్యత్తులో శ్రీకాంత్ సెంటర్ గానూ మారాలని ఆకాంక్షించారు.

### 'యర్రా' కవాత్..

శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఖమ్మం గాంధీచౌక్ నుంచి బోసు బొమ్మ సెంటర్ వరకు రెడ్ షర్ట్స్, శారీస్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మనవళ్లు ప్రదర్శించిన కర్ర సాము ఆకట్టుకుంది. సెంటర్ లో ఏర్పాటుచేసిన శ్రీకాంత్ విగ్రహాన్ని బీవీ రాఘవులు ఆవిష్కరించారు. శ్రీకాంత్ ను అంతిమ గడియల నుంచి కాపాడేందుకు యజత్నించిన వారిలో ఒకరైన మధురై ఎంపీ వెంకటేష్ ఈ వైగ్రహావిష్కరణకు రావాల్సి ఉందని, మార్చి నెలలో ఆరు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోనూ ఎలక్షన్స్ జరుగుతున్న దృష్ట్యా ఆయన రాలేకపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా




కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, సత్తుపల్లి, మధిర డివిజన్ కార్యదర్శులు శీలం సత్యనారాయణ రెడ్డి, మడుపల్లి గోపాల్ రావు, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

## - అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అడిషనల్ డీసీపీ లా డ ఆర్డర్ ప్రసాద్ రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..జిల్లా సరిహద్దుల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేయాలని అన్నారు చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహణ, డయల్ 100 కాల్స్, పిటిషన్ ఎంక్వైరీలు, విలేజ్ హిస్టరీ షీట్లు, హిస్టరీ షీట్లు, ఎన్‌బిడబ్ల్యులు, సిసిటిఎన్ఎస్, రిసెప్షన్, యుఐ కేసులు, వివిధ కేసుల్లోని వాహనాలు, పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, 5-ఎస్ అమలు, గ్రామ సందర్శన, అంతర్ రాష్ట్ర సరిహద్దు ఇసుక చెక్‌పోస్టులు, పెట్రోలింగ్ వ్యవస్థ, విజిబుల్ పోలీసింగ్ అమలుపై సమీక్ష జరిపారు.




# న్యూ ఇరా వివాన్ స్కూల్ నందు ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస్ నగర్ లో గల న్యూ ఇరా వివాన్ స్కూల్ ప్రాంగణం నందు ప్రఖ్యాత శాస్త్రవేత్త అయిన సి.వి.రామన్ జన్మదినం సందర్భంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సివి రామన్ జీవిత విశేషాలను ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ తరగతుల నుండి విద్యార్థులు వివిధ శాస్త్రీయ ప్రయోగాలను చేసి వాటి గురించి వివరించారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ మోడల్స్ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించిన కోసం ఈ కార్యక్రమం నిర్వహించామని, విద్యార్థులు శాస్త్రి ఆలోచనలను అభివృద్ధి చేసుకుంటూ అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యార్థులను సూచించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థుల యొక్క ప్రతిభను కొనియాడుతూ విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమము నందు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ చావా హారిక , సైన్స్ విభాగానికి చెందిన భూమిక, స్వర్ణలత తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# "సర్వజ్ఞ" లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

## విద్యార్థుల ప్రదర్శనలు అద్భుతం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమం ప్రారంభంలో భారతరత్న సర్ సి.వి. రామన్ చిత్రపటానికి కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, పాఠశాల యాజమాన్యం పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ సి.వి. రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' ప్రపంచ గతిని మార్చిందని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే ఈ సైన్స్ డే ముఖ్య ఉద్దేశమని వివరించారు. పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ, సైన్స్ అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, నిత్య జీవితంలో దాని ప్రాముఖ్యత ఎంతో ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సైన్స్ ఒక సరైన బాటగా నిలుస్తుందని ఆమె ఆకాంక్షించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో అన్ని తరగతుల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో విద్యార్థులు ప్రదర్శించిన రకరకాల సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నైపుణ్యాన్ని, తెలివితేటలను చూసి అతిథులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మిక్కిలినేని మంజుల ని పాఠశాల యాజమాన్యం శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మోడల్ మునిసిపాలిటీ గా వైరా

## - వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. వైరా మున్సిపాలిటీ పాలకవర్గం మొదటి సాధారణ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో వార్డ్ కౌన్సిలర్లు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం మున్సిపాలిటీలో సమస్యలు తెలుసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. మున్సిపల్ పాలకవర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వైరా మునిసిపాలిటీ ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రస్తుతం 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు మున్సిపాలిటీలోని విలీన గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు తీసుకువస్తానని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తానని తెలిపారు. మున్సిపాలిటీ పాలకవర్గం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మున్సిపాలిటీని 100 కోట్ల రూపాయలతో అభివృద్ధికి ప్రణాళిక చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కమిషనర్ గురులింగం, మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం గీతాంజలిలో ఘనంగా సైన్స్ దినోత్సవం





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాసనగర్ లోని గీతాంజలి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రఖ్యాత శాస్త్రవేత్త సి.వి రామన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ టి.వి.అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్ లు నివాళులర్పించారు. కరస్పాండెంట్ టి.వి. అప్పారావు జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సైన్స్ ఎక్స్ ఫో ఏర్పాటు చేసారు. ఈ ప్రదర్శనలో పర్యావరణానికి, గ్లోబల్ వార్మింగ్, వాతావరణ కాలుష్యానికి సంబంధించిన ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి




హైదరాబాద్ , కూకట్పల్లి :: **(నేటి శుభోదయ):** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా కుకట్పల్లి బాలాజీ నగర్ లో శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్పోలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ వర్కింగ్ మోడల్స్ తో ఆలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఏ ఎస్ జలంధరాచారి , అసిస్టెంట్ ప్రొఫెసర్ మ్యాథ్ డిపార్ట్మెంట్ ఆఫ్ హెచ్ సి యు మరియు డాక్టర్ ఉజాల సింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ హెచ్ సి యు విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం సైన్స్ థీమ్ ఉమెన్ ఇన్ సైన్స్ కేటలైజింగ్ వికసిత్ భారత్ గురించి వివరించారు విద్యార్థులను ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఉద్దేశించారు నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు విద్యార్థినీ విద్యార్థులు చేసిన స్మార్ట్ డోర్ లాకింగ్ సిస్టం, సాటిలైట్ ట్రాకర్ మరియు ఎల్పిజి గ్యాస్ డిటెక్టర్ నమూనాలు ఆకట్టుకున్నాయి నమూనాలను పరిశీలించి వారిని ప్రోత్సహిస్తూ బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం శివరామకృష్ణ ఆర్.ఐ పద్మజ కోఆర్డినేటర్ మురళీకృష్ణ , ప్రిన్సిపాల్ సునీల , డీన్ శ్రీనివాస్, సి ఇంచార్జ్ సంతోష్ కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అన్ని చర్యలు : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు, నేటి శుభోదయ ::: ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలో రోగులకు అవసరమైన, మెరుగైన సౌకర్యాలు కల్పించి ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు అన్నివిధాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి (హెచ్ డిఎస్ ) రివ్యూ మీటింగ్ శనివారం ఏలూరు కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో జరిగింది. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, కలెక్టర్ వెట్రి సెల్వి తో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆసుపత్రిలోని పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఖాళీలు వేగంగా భర్తీ చేయాలని డిఎంఈ



కి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. సరైన వైద్యం అందించలేని పరిస్థితుల్లో అనేక మంది రోగులను విజయవాడ ఆసుపత్రికి పంపిస్తున్న పరిస్థితి మారాలని, రోగులకు ఇచ్చే మందుల సరఫరాలో లోపాలను సరిచేయాలని, పారిశుధ్య పనుల్లో శ్రద్ధ



వహించాలని కోరారు. ఏలూరు సహా, జంగారెడ్డిగూడెం, కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు ప్రభుత్వ బోధనాసు పత్రిలో పనిచేసేందుకు వైద్యులు కూడా ముందుకు రాని పరిస్థితి ఉందన్న ఎంపీ, దీనిపై దృష్టి పెట్టి, వైద్య సిబ్బంది, పరిపాలనా సిబ్బంది ఖాళీలను భర్తీ చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిఎంఈ ను ఆదేశించారు. నిబంధనల ప్రకారం ఏపీపీఎస్సి ద్వారా వైద్య సిబ్బంది నియామకాలు చేపట్టాల్సి ఉందన్న డిఎంఈ తాత్కాలిక ప్రాతిపదికన అత్యవసర నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిఎస్ఆర్ నిధులు తీసుకువచ్చి ఇటీవలే ఆసుపత్రిలో వైద్య పరికరాలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసిన ఎంపీ, ఆసుపత్రిలో సౌకర్యాల కల్పన కోసం సిఎస్ఆర్ నిధుల ద్వారా మరో 50 లక్షలు



సమకూర్చేందుకు హామీ ఇచ్చారు. ప్రాధాన్యతా క్రమంలో ముందుగా టాయిలెట్స్, దోమతెరలు వంటి ఏర్పాట్లకు ఈ నిధులు వినియోగించాలని ఆదేశించారు. ఏలూరు ఆసుపత్రికి ఇప్పటికే ఒక



అంబులెన్స్ ఇవ్వటం జరిగిందని, మరో అంబులెన్స్ త్వరలో అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఏసీ యూనిట్ పనిచేయకపోవటం సహా అనేక సమస్యలపై ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే, డిఎంఈ సమక్షంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరణ ఇచ్చారు. గుండె సంబంధిత రోగుల వైద్యానికి ఆసుపత్రిలో క్యాథలాబ్ ఏర్పాటు చేస్తే హృద్రోగ మరణాల సంఖ్యను తగ్గించవచ్చని, దీనికి అవసరమైన నిధుల కోసం ప్రభుత్వంతో మాట్లాడుతానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఆసుపత్రిలోని పరిస్థితులు, చేయాల్సిన అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక తయారు చేయాలని డిఎంఈ ను, ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశించారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఇంజీనియస్-2026 వేడుకలు

డాక్టర్ సునీల్‌కుమార్ జంగాల గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ (గోల్డ్‌మెడలిస్ట్ ) చేతులమీదుగా నేషనల్ సైన్స్ డే ప్రారంభోత్సవం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనగర్‌కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇంజీనియస్-2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సునీల్‌కుమార్ జంగాల ఎం డి,



డిఎం గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ (గోల్డ్‌మెడలిస్ట్ ), స్కూల్ డైరక్టర్ కొండా శ్రీధర్ రావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ ఇంజీనియస్-2026 లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సునీల్‌కుమార్ జంగాల మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి నూతన ఆవిష్కరణలకు సిద్ధం కావాలని 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నామని 1930లో సర్.సి.వి.రామన్ భౌతికశాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు నోబెల్ బహుమతి పొందారని తెలియజేశారు. ప్రతి విద్యార్థి అంకితభావం, క్రమశిక్షణ కలిగి ఓటమికి కుంగిపోకుండా విజయాలను సాధించాలంటూ




విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్టులు వారి ఆలోచనలు ప్రదర్శనకు మాత్రమే కాకుండా ఉపయోగంలోకి వచ్చేలాగా ప్రయత్నించాలని



ఆకాంక్షించారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలకు గొప్ప వేదికను అందించిందని విద్యార్థులంతా శాస్త్రీయమైన విజ్ఞానాన్ని పొందుతూ బావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరుతూ ఇక్కడికి ఆహ్వానించి చిన్ననాటి జ్ఞాపకాలను, గ్లోబల్‌సైన్స్‌ను గుర్తుచేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఆసియాలో మొదటి నోబెల్ అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్ఠాత్మక భారతరత్న అందుకున్న విజ్ఞాన కెరటం, భారతదేశ విజ్ఞాన యోధుడు సర్ సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన సందర్భంగా 1987 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే జరుపుకుంటున్నామంటూ, 2026 నేషనల్ సైన్స్ డే థీమ్‌గా ఈ సంవత్సరంగా "వికసిత భారత్ నిర్మాణంలో మహిళా శాస్త్రవేత్తలు" అనే థీమ్‌ను విద్యార్థులకు వివరించడం జరిగినది విజ్ఞాన శాస్త్రం సాంకేతికత, ఆవిష్కరణలో విద్యార్థులు కీలకం కావాలని ఆకాంక్షించారు. సైన్స్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో కీలకమైనదని విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు ఆలోచింపజేస్తూ ప్రయోగాత్మకంగా రుజువుచేయుటకు స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రోత్సాహన్ని అందిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ ముఖ్యఅతిథికి కతజ్ఞతలు తెలియజేస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ క్విజ్, సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికేట్స్‌లను అందించి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

మిగిలిన ముప్పై ఎకరాల భూమి ఏమైంది?

దానం చేసిన భూమిని లాక్కునే హక్కు ఎవరిచ్చారు?

కాంగ్రెస్ సర్కార్ కు ఈటల రాజేందర్ సూటి ప్రశ్న

కూల్చివేతలకే పరిమితమైన రేవంత్ రెడ్డి పాలన

బాధితులకు బాసటగా నిలిచిన భారతీయ జనతా పార్టీ

అంబేద్కర్ భవనంలో కన్నీటి ఘోష

బాధితులకు స్వయంగా భోజనం వడ్డించిన ఈటల రాజేందర్

నియంతల కంటే దారుణమైన అహంకారం, పేదల ఉసురుతో ప్రభుత్వ పతనం ఖాయం

మీడియా సమావేశంలో ఈటెల రాజేందర్ ఆగ్రహం



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిరుపేదలకు దానం చేసిన భూమిని దౌర్జన్యంగా లాక్కునే హక్కు కాంగ్రెస్ పాలకులకు ఎవరిచ్చారు?.. కనీస కనికరం లేకుండా నిద్రమత్తులో ఉన్న అభాగ్యుల ఆవాసాలను నేలమట్టం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలి.. అరవై రెండు ఎకరాల భూదాన్ భూమిలో ముప్పై రెండు ఎకరాల్లో పేదలు తలదాచుకుంటుంటే అమానుషంగా లాక్కున్న అధికార పక్షం, మిగతా ముప్పై ఎకరాల భూమిని ఏ బడాబాబులకు కట్టబెట్టిందో, ఆ భూమి ఏమైందో తక్షణమే లెక్క చెప్పాలి" అంటూ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకుడు ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. శనివారం ఆయన ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో తలదాచుకుంటున్న భూదాన్ బాధితులను పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. నిలువనీడ కోల్పోయి ఆకలితో అలమటిస్తున్న బాధితులకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈటల రాజేందర్ స్వయంగా అభాగ్యులకు భోజనం వడ్డించి వారి కన్నీళ్లు తుడిచారు. ఈ కష్టకాలంలో పేదల పక్షాన భారతీయ జనతా పార్టీ నిరంతరం అండగా నిలుస్తుందని వారికి హామీ ఇచ్చారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు. గత ఐదు రోజులుగా వెలుగుమట్ల ప్రాంతంలో అమాయక ప్రజల కన్నీళ్లతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్లెదుటే గుడిసెలు కూలిపోయి బతుకులు రోడ్డున పడటంతో ఈ ప్రభుత్వం సర్వనాశనం కావాలని బాధితులు శాపనార్థాలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ఒక్క స్థానం మినహా అన్ని స్థానాలను అధికార పక్షానికే కట్టబెట్టారని, కీలక మంత్రి పదవులు కూడా ఈ జిల్లాకే దక్కాయని గుర్తుచేశారు. పలువురు మంత్రులు ఉన్నా తమకు న్యాయం జరుగుతుందని జనం ఎంతో సంబురపడ్డారని, కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే దారుణంగా తమ ఇళ్లనే కూల్చివేస్తారని నిరుపేదలు ఏనాడూ ఊహించలేదని విమర్శించారు. మొదట్నుంచీ కాంగ్రెస్ దమననీతినే కొనసాగిస్తోందని మండిపడ్డారు. భూదాన్ భూమి అంటేనే నిరుపేదలకు దానం చేసిన భూమి అని పాలకులకు కనీస స్పృహ లేదా అని ఈటల రాజేందర్ నిలదీశారు. మహానుభావుడు వినోబా భావే వేలాది ఎకరాలను దానం చేశారని అందులో భాగంగానే సర్వే సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిదిలలో అరవై రెండు ఎకరాల భూదాన్ భూమి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆనాడు ఈ భూములను ఎవరూ పట్టించుకోలేదని కానీ నేడు ఆ ప్రాంతంలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో బడాబాబుల కన్ను అటు వైపు పడిందని ఆరోపించారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన కేవలం కూల్చివేతలకే పరిమితమైందని ధ్వజమెత్తారు. నిరుపేదలకు భూములు పంచడం చేతకాని ఈ ప్రభుత్వానికి ఉన్న భూములను కబ్జా చేయడం లాక్కోవడం మాత్రమే తెలుసునని తీవ్రంగా విమర్శించారు. రెండు వేల పంతొమ్మిదిలోనే న్యాయమూర్తి చల్లా కోదండరాం ఈ పేదలకు విద్యుత్తు నీళ్లు ఇవ్వాలని ఆదేశించినా ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈనాటి ప్రభుత్వం ఆ కనీస వసతులు కల్పించకపోగా దౌర్జన్యంగా ఉన్న ఇళ్లను కూడా లాక్కుందని మండిపడ్డారు. ఏ న్యాయస్థానం ఇళ్లు కూల్చమని ఆదేశాలు ఇచ్చిందని రక్షక భటులతో వెళ్లి బలవంతంగా ఇళ్లు లాక్కున్నారని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పేదల గుడిసెలు కూల్చిన పాలకులకు కబ్జా చేసిన బడాబాబుల వద్ద ఉన్న వందలాది ఎకరాల భూములు వెనక్కి తీసుకునే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. పెద్దల జోలికి వెళ్లే ధైర్యం లేకనే ఏ దిక్కూ లేని అభాగ్యులపై ప్రతాపం చూపుతున్నారని దుయ్యబట్టారు. అరవై రెండు ఎకరాల భూమిలో ముప్పై రెండు ఎకరాల్లో పేదలు తలదాచుకుంటుంటే దాన్ని అమానుషంగా లాక్కున్నారని, మిగతా ముప్పై ఎకరాలు ఎవరి చేతుల్లో ఉన్నాయో ఆ భూమి ఏమైందో చెప్పాలని నిలదీశారు. ఆ ముప్పై ఎకరాల భూమి లెక్క జిల్లా పాలనాధికారి చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం పేదల కళ్లలో మట్టి కొట్టిన అత్యంత దుర్మార్గపు ప్రభుత్వమని విమర్శించారు. జిల్లాలో ఉన్న భూదాన్ భూముల వివరాలు మొత్తం వెంటనే బహిర్గతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస కనికరం లేకుండా పేదల ఆవాసాలను కూల్చివేసి తప్పు జరిగినందుకు ముఖ్యమంత్రి బేషరతుగా బాధితులకు క్షమాపణ చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. పేదలు ఓట్లు వేస్తే గద్దెనెక్కిన ఈ పార్టీ పేరుకు మాత్రమే పేదల పార్టీ అని చేతల్లో మాత్రం రాక్షస పార్టీ అని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని, కూల్చిన చోటే ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహ జ్వాలల్లో ఈ ప్రభుత్వం మాడిమస్సైపోవడం ఖాయమని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి



దేవకి వాసుదేవరావు, గల్లా సత్యనారాయణ , నాయకులు శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వీరవల్లి రాజేష్, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, కుమిలి శ్రీనివాస్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, ఏలూరి నాగేశ్వరరావు, కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి,మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ స్కూల్ లో విజ్ఞాన విప్లవానికి నాంది పలికిన సైన్స్ ఎగ్జిబిషన్ ఎక్స్పో




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ రెజోనెన్స్ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ అండ్ ఎక్స్పో కార్యక్రమం విజ్ఞానోత్సవంగా, ఆవిష్కరణల మహోత్సవంగా నిలిచింది. విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, శాస్త్రీ య ఆలోచనా శక్తి ఈ ప్రదర్శనలో ప్రతిధ్వనించింది. పునర్వినియోగ శక్తి వనరులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పర్యావరణ పరిరక్షణ, అంతరిక్ష సాంకేతికత, వ్యవసాయ అభివృద్ధి వంటి ఆధునిక అంశాలపై రూపొందించిన మోడల్స్




సందర్శకులను ఆశ్చర్యానికి గురి చేశాయి. ప్రతి ప్రాజెక్ట్ సమాజ సమస్యలకు శాస్త్రీ య పరిష్కారాన్ని సూచిస్తూ భవిష్యత్తు దిశగా విద్యార్థుల ఆలోచనలను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జాగృతి హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్యులు రాజశేఖర్ గౌడ్ హాజరై విధ్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ" విజ్ఞానం అనేది కేవలం ప్రయోగశాలలో మాత్రమే కాదు ప్రతి మనిషి ఆలోచనలలో ఉండాలి. ఆరోగ్య రంగంలోను శాస్త్రీ య దృక్పథం మానవ సేవకు బలమైన





పునాది. విధ్యార్థులు చిన్న వయసులోనే పరిశోదన మనోభావాన్నీ పెంపొందించుకోవాలని సూచించారు.పాఠశాల చైర్మెన్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "విద్య అనేది కేవలం పుస్తకాల పరిమితిలో ఉండకూడదు. పరిశోధనాత్మక దృక్పథం, ప్రశ్నించే స్వభావం, సృజనాత్మక ఆలోచనే భవిష్యత్తు నాయకులను తయారు చేస్తుంది. రెజోనెన్స్ స్కూల్ ఆ లక్ష్యాన్ని సాధించడానికి కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు కరస్పాండెంట్ నీలిమా మాట్లాడుతూ "మన విద్యార్థులు విజ్ఞానాన్ని కేవలం అభ్యసించడమే కాదు, దానిని అన్వయించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఆవిష్కరించడం గర్వకారణం. ఇలాంటి కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతాయి" అని అభినందించారు. ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయుల సమగ్ర మార్గదర్శకత్వం, సైన్స్ డిపార్ట్మెంట్, విద్యార్థుల కృషి, నిర్వాహకుల కట్టుదిట్టమైన ప్రణాళికతో ఈ ఎగ్జిబిషన్ విజయవంతంగా నిర్వహించబడింది. తల్లిదండ్రులు, అతిథులు, విద్యావేత్తలు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. కార్యక్రమం చివర్లో ఉత్తమ ఆవిష్కరణలకు బహుమతులను అందజేశారు.


# ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక భరోసా

**3కోట్ల పైగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 312 లబ్ధిదారులకు లబ్ది**

**20 మందికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు ఆర్థిక భరోసాను ఇస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకర్గంలోని 20 మంది లబ్ధిదారులకు రూ.15 లక్షల రూపాయల ముఖ్యమంత్రి ఆర్థిక చెక్కులను శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ,ఈ 20 మాసాల్లోనే కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 312 మంది లబ్ధిదారులకు రూ.3కోట్ల 10వేల 711 లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎంఎల్ ఏ పల్లె సింధూర రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పేదలకు జబ్బు చేస్తే చికిత్స కోసం ఆసుపత్రులకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా



నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చెక్కులను పేదలకు అందజేస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఆరోగ్య సేవల కోసం పేదలు ఎంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని పూర్తి చేశారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూటమి ప్రభుత్వాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కూటమి పార్టీల నాయకులు పుట్టపర్తి పట్టణ టీడీపీ అధ్యక్షులు బోయ రామాంజనేయులు, గంగాధర్ నాయుడు, బెస్త చలపతి తదితరుకు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాన్ని సందర్శించిన ఏఎంసి చైర్మన్



ఏన్కూరు, ( ఎమ్మెస్ గోపాలరావు, నేటి శుభోదయ )::: ఏన్కూరు మండల కేంద్రంలోని గురుకుల విద్యాలయాన్ని శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోత్ లచ్చి రామ్ నాయక్ సందర్శించారు.



విద్యార్థుల భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.... ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని నిరంతరం శ్రమించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్ననాటి నుండే నైతిక విలువలను అలవర్చుకోవాలని కోరారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను మర్చిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేము రాజు, డిప్యూటీ వార్డెన్ అంజాద్ పాషా, సీనియర్ ఉపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఎన్ఎంఎంఎస్ కు గాయత్రి దేవి ఎంపిక



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ కు ఏన్కూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని పేల ప్రోలు గాయత్రీ దేవి అత్యంత ప్రతిభ కనబరచి ఎంపికయింది. మండలం లో గాయత్రి దేవి ఒక్కరే ఎంపిక కావడం విశేషం. గత ఏడాది నవంబర్లో పరీక్షలు నిర్వహించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో బీసీడీ నుండి ఎంపికయింది. ఎనిమిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు రూ 12 వేల రూపాయలు ప్రభుత్వం స్కాలర్షిప్ అందిస్తుంది. ఎన్ ఎం ఎం స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థిని పాఠశాల హె ఎం లక్ష్మా, ఉపాధ్యాయునీలు అభినందించారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన ఐదు రోజుల ఎంబెడెడ్ ఏ.ఐ వర్క్ షాప్




ఖమ్మం, నేటి శుభోదయ ::: సాఫ్ట్ వేర్ రంగం కేవలం ప్రోగ్రామింగ్ కి మాత్రమే పరిమితం కాదని, హార్డ్ వేర్ రంగం లో సైతం తన స్థానాన్ని సుస్థిర పరుచుకుంది అని యస్.బీ.ఐ.టీ కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో ఐదు రోజుల ఎంబెడెడ్ ఏ.ఐ వర్క్ షాప్ ముగింపు వేడుకలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఎంబెడెడ్ సీ ద్వారా ఇప్పటికే ఎలక్ట్రికల్ మరియు ఎలెక్ట్రానిక్స్ రంగంలో సాఫ్ట్ వేర్ ప్రోగ్రామింగ్ వాడుకలో ఉన్నప్పటికీ, కొత్తగా మైక్రో కంట్రోలర్స్ లో కృత్రిమ మేధ ను అనుసంధానించడం ద్వారా నూతన అధ్యయనానికి నాంది పలికిందని తెలిపారు. ముగింపు వేడుకలకు కెర్నల్ మాస్టర్స్ ఫౌండర్ డైరెక్టర్ బి.కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. తమ కళాశాలలోని ఈ. సీ.ఈ, ఈ.ఈ.ఈ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన వర్క్ షాప్ విద్యార్థులకు





ఇంటిగ్రేటెడ్ చిప్స్ లో ప్రోగ్రామింగ్ పై అవగాహన కల్పించగలిగామని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి తెలిపారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్, ఐ. ఓ.టీ, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, సెమీ కండక్టర్ రంగాలలో హార్డ్ వేర్ తో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ఎలా వినియోగంలో ఉందో ప్రాక్టికల్ గా వివరించగలిగామని తెలిపారు. కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మనిషి దైనందిన వ్యవహారాలను సులభతరం చేయగా, హార్డ్ వేర్ కు జోడించడంతో జీవన శైలి సులభతరం అయిందని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిధి కిషోర్ కుమార్ మాట్లాడుతూ కేవలం రవాణా రంగం లో నే కాక వైద్య రంగంలో కూడా రోబోటిక్ సర్జరీ లో సైతం ఎంబెడెడ్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ వినియోగంలో ఉందని తెలిపారు. సూక్ష్మమైన చిప్ నుండి అంతరిక్ష పరిశోధనల వరకు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం సాఫ్ట్ వేర్ వైపే కాక, వివిధ టెక్నాలజీ లను మిళితం చేసే ఆలోచన చేయాలని సూచించారు. నేటి సమాజంలో ప్రతి రంగంలో కృత్రిమ మేధ తప్పనిసరి అయిందని గుర్తు చేస్తూ, విద్యార్థులు అటు హార్డ్ వేర్ వైపు, ఇటు సాఫ్ట్ వేర్ వైపు రెండు రంగాలలో ఉద్యోగాలకు సిద్ధంగా ఉండగలరని అభిప్రాయపడ్డారు. సెమీ కండక్టర్, మైక్రో కంట్రోలర్స్ లలో మెషిన్ లెర్నింగ్ మోడల్స్ ను అనుసంధానించడమే ఎంబెడెడ్ ఏ.ఐ అని నిర్వచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డి. నాగరాజు, ఈ.సి.ఈ. విభాగపు అధిపతి డాక్టర్ కె. అమిత్ బింధాజ్, ఈ.ఈ.ఈ. విభాగపు అధిపతి డాక్టర్ టి. చరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి మండలంలో ఆరోగ్య సంస్థలపై డీఎంహెచ్ఓ రామారావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రామారావు నేలకొండపల్లి మండలం పరిధిలోని బొదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు మరియు నెలవారీ నివేదికలను పరిశీలించి నమోదు సక్రమతను తనిఖీ చేశారు.



ఔషధాల లభ్యత, శీతలీకరణ నిర్వహణ , పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా సూచనలు ఇచ్చారు. అనంతరం చెరువు మాధారం గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఓపీ, ఐపీ, గర్భిణీ, ప్రసూతి సేవలు, టీకాల నమోదు, ఔషధ నిల్వలు, ప్రయోగశాల



నివేదికలు తదితర రికార్డులను పరిశీలించారు. సేవల అమలుపై సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు. తరువాత తహసీల్దార్ తో కలిసి పౌర హక్కులపై అవగాహన సదస్సులో పాల్గొని, ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సముదాయ ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు గురైన రోగులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి, అవసరమైన చికిత్స, కుక్క కాటు నిరోధక టీకా సమయానికి అందుతున్నదని నిర్ధారించారు. రోగులకు పూర్తి వైద్యసేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈకార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారిణి డాక్టర్ గీత, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో ప్రజలకు సమర్థవంతమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# టీవీ కంపెనీ సేవ లోపం వినియోగదారునికి అనుకూలంగా కమిషన్ తీర్పు

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: పనిచేయని టీవీ వ్యవహారంలో టీవీ కంపెనీ, డీలర్ సేవల్లో లోపం ఉన్నట్లు జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ తేల్చింది. ఖమ్మం జిల్లా తనికెళ్ళ గ్రామానికి చెందిన పిర్యాది తుప్పతి మల్లిఖార్జునరావు కొనుగోలు చేసిన సామ్‌సంగ్ ఎల్ఈడీ టీవీ మొదటి రోజు నుంచే సరిగా పనిచేయక పోవడంతో కంపెనీ ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ కంపెనీ వారు స్పందించక పోవడంతో వినియోగదారుడు తమ న్యాయవాది బండారు నరేష్ ద్వారా లీగల్ నోటీస్ పంపి కమిషన్ లో కేసు వేశాడు. కమిషన్ కేసు పూర్వ పరాలను పరిశీలించి, పాడైపోయిన టీవీకి బదులుగా కొత్తది టివి ని ఇవ్వాలని, రూ.10,000 మానసిక వేదనకు, రూ.10,000 న్యాయ ఖర్చులను చెల్లించాలని వినియోగ దారుల కమిషన్ ఇంచార్జ్ చైర్మన్ వి .లలిత, సభ్యురాలు మాధవి లత తీర్పు చెప్పారు.

# టీడీపీలో చేరిన పోలవరం వైసీపీ ముఖ్య నాయకులు

**కండువాలు కప్పి ఆహ్వానించిన ఎంపీ, ఎమ్మెల్యే**




ఏలూరు, నేటి శుభోదయ ::: పోలవరం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ విధివిధానాలు, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఆకర్షితులై పోలవరం మండలానికి చెందిన పలువురు కీలక వైసీపీ నాయకులు శనివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఏలూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు బడేటి రాధాకృష్ణయ్య సమక్షంలో పోలవరం నియోజక వర్గానికి చెందిన పలువురు నేతలు టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన ప్రముఖులలో పోలవరం మండలానికి చెందిన అల్లు జగన్ మోహన్ రావు, నగినడి సత్యనారాయణ, నగినడి ఆంజనేయులు, సానపతి రాంబాబు, బోనుమద్ది సత్యనారాయణ, మదేపల్లి నరేష్ బాబు, కుప్పల సతీష్, మాదేపల్లి కనకదుర్గ ప్రసాద్, మార్పినాడి పోసరావు, మాదేపల్లి సత్యామణికంఠ, మండిగా సత్య గణేష్ ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్ట మహేష్ కుమార్, జిల్లా టీడీపీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరుతున్నట్లు నాయకులు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ చేరికతో పోలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని బొరగం శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో పోలవరం మండలం పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ, బుట్టాయగూడెం మండలం పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, ఇతర నేతలు పాల్గొన్నారు.

# వైరా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గా - శీలం చంద్రశేఖర్ రెడ్డి

**ఏకగ్రీవంగా ఎన్నుకున్న వైరా మండల గ్రామపంచాయతీల సర్పంచులు**



వైరా, నేటి శుభోదయ ::: వైరా శాసనసభ్యులు మాలోత్‌రాందాస్‌నాయక్ సమక్షంలో గ్రామపంచాయతీ సర్పంచుల అభిప్రాయాన్ని తెలిజేసి ఏకగ్రీవంగా నారపునేనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శాలువాతో శీలం చంద్రశేఖర్ రెడ్డి వారితో పాటు గ్రామపంచాయతీ సర్పంచులను ఘనంగా సన్మానించారు. సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నిక కాబడిన సర్పంచుల సంఘం కార్యవర్గం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జెర్రిపోతుల వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు జవ్వాజి అశ్విని, కార్యదర్శి బానోత్ బాలాజీ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, సర్పంచులు మేడూరి రామారావు, మన్నెం హనుమంతరావు, తడికమళ్ళ నాగార్జున, నూతి వెంకటేశ్వరరావు, మరియు లక్కిరెడ్డి ప్రభాకర్, జవ్వాజి నాగరాజు, ఉప సర్పంచ్ షేక్ ఇస్మాయిల్ తదితర పాల్గొన్నారు.

# వి.డి.ఓస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల వి.డి.ఓస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో సైన్సు ఎక్స్పో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కట్టా సత్యప్రసాద్, జిల్లా జన విజ్ఞాన వేదిక మోహన్, పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్రావు, కె. నీలిమ లు సైన్స్ ఎక్స్పోను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్టా సత్యప్రసాద్ మాట్లాడుతూ మన రెజొనెన్స్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు. సైన్సుకు ఉన్న ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులలో మానసిక స్థైర్యం, వ్యక్తిత్వ వికాసం జరగటానికి సైన్స్ నమూనాలను తయారుచేసి, వాటిని ప్రయోగా



త్మకంగా చేసి చూపించుట వలన విద్యార్థులలో సృజనాత్మకత శక్తి పెరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకట రామన్ 28-02-1928 న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచిన ఈ రోజును నేషనల్ సైన్స్ గా జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. భారతదేశపు వైజ్ఞానిక రంగంలో ఏకైక నోబెల్ బహుమతి విజేతగా, భారత రత్నగా మనందరికి సుపరిచితుడు శ్రీ చంద్రశేఖర్ వెంకట రామన్ (సి.వి. రామన్) అని తెలియజేశారు. డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్య అంటే కేవలం మార్కులు, పుస్తకాలు మాత్రమే కాదు, అన్ని రంగాలలో అనేక విధాలుగా నైపుణ్యాన్ని పెంచేదే నిజమైన విద్య. అటువంటి నైపుణ్యాన్ని పెంచేందుకు ఇటువంటి సైన్సు ఎక్స్పో శాస్త్రసాంకేతిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని, రెజొనెన్స్ ఇన్ఫో సైన్స్ ఎక్స్పో కార్యక్రమంలో విద్యార్థులు చక్కగా ప్రాజెక్టులను తయారుచేసి ఉత్సాహంగా పాల్గొన్నారని తెలియజేశారు. డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ సైన్స్ ఇన్నోవేటివ్ ఎక్స్పోలు శ్రద్ధగా తయారు చేసి చూపించడం, వివరించడం పిల్లలలోనే నైపుణ్యాన్ని తెలియజేస్తుందన్నారు. సర్ సి.వి. రామన్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్రావు, కె. నీలిమ, ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులకు సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాకతీయ హైస్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు

**ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి**




మంథని,ఫిబ్రవరి -28 నేటి శుభోదయ: మంథని పట్టణ కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ లో జాతీయ సైన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్ ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ (1888-1970) భారతదేశపు అగ్రశ్రేణి భౌతిక శాస్త్రవేత్త. కాంతి పరిక్షేపణంపై పరిశోధనలు చేసి, 1928లో రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నారు. ఈ ఆవిష్కరణకు గాను 1930 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి నీ సి వి రామన్ అందుకున్నారు. ఈయన గౌరవార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న 'జాతీయ సైన్స్ దినోత్సవం'



జరుపుకుంటారు.సి వి రామన్ కు 1930: భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి. 1954: భారతరత్న పురస్కారం అందుకున్నారు.ద్రవాల గుండా కాంతి ప్రయాణించినప్పుడు దాని తరంగ దైర్ఘ్యంలో మార్పులు వస్తాయని ఆయన నిరూపించారు.ఉద్యోగం చేస్తూనే రాత్రివేళల్లో పరిశోధనలు చేసి విజ్ఞాన శాస్త్రానికి అంకితమయ్యారు.రామన్ ఎఫెక్ట్ వంటి కీలకమైన ఆవిష్కరణల ద్వారా ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారతదేశ కీర్తిని పెంచిన మహనీయుడు.అని అన్నారు.పాఠశాల లో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులను ఆయన పాఠశాల డైరెక్టర్ తో మరియు పాఠశాల సిబ్బందితో కలిసి పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ ల గురించి అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లాయిగూడలో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

**రూ. 30 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పనులు**

**ప్రారంభించిన ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం 28 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ:: సిద్దిపేట జిల్లా : కుకునూరు పల్లి మండల పరిధిలోని ఎల్లాయిగూడ గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారిపై ఎదురవుతున్న రవాణా ఇబ్బందులను తొలగించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 30 లక్షలతో నూతనంగా నిర్మించ తలపెట్టిన కల్వర్టు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఉమ్మడి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తోందని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఈ కల్వర్టు నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుదర్శన్, రెడ్డమైన రవీందర్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు
# ఘనంగా వీడ్కోలు వేడుకలు
### ముఖ్య అతిథిగా హాజరైన రచయిత ప్రొఫెసర్ బైరెడ్డి కృష్ణారెడ్డి




భువనగిరి, ఫిబ్రవరి 28 (నేటి శుభోదయ): విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ భువనగిరి చైర్మన్ , బీ స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పట్టణంలోని సోమ రాధ కృష్ణ,ఫంక్షన్ హాల్ లో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రచయిత ప్రొఫెసర్ బైరెడ్డి కృష్ణారెడ్డి , రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముద్దం బాల్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు రాయబోయే పరీక్షలకు ఇష్టంతో రాయాలని కష్టంతో కాదు అని అన్నారు . విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా పరీక్షలు రాసేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధైర్యంగా రాయాలని మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులను దీవించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాపించి నాటి నుండి నేటి వరకు 100శాతం కూడిన పదవ ఫలితాలు వస్తున్నాయని అదేవిధంగా గత సంవత్సరంలో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించామని,భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యకు కేరాఫ్గా విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిలుస్తుందని అన్నారు. .మీరు జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్న ఉన్నత చదువులను చదవాలన్న పదవ తరగతే మీ పునాదికి నాందిఅన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి , బాల్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపల్స్ అపర్ణ , స్వాతి , శ్రీ విద్య , ఉపాధ్యాయుల బృందం , తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## నారాయణఖేడ్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు
### సి.వి రామన్ లాంటి శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి కీర్తి



నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి: తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ (బాయ్స్--1) నారాయణఖేడ్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ రాములు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక వినూత్న నమూనాలను రూపొందించి ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, శక్తి సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన నమూనాలను అందరినీ ఆకట్టుకున్నాయి. ఉత్తమ నమూనాలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. పాఠశాల విజ్ఞనశాస్త్రం ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి మరియు ఆస్రా సుల్తానా లను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి సి.వి రామన్ లాంటి శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. విజ్ఞానం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ సంజీవ్ నాయక్, స్కూల్ కోఆర్డినేటర్ మొహమ్మద్ జాకిర్, పీ.ఈ.టి అజీజ్, పీడీ సంతోష్. ఉపాధ్యాయులు నవనీత, బుజమ్మ, సుధీర్, రవీందర్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## నారాయణఖేడ్ లో మున్సిపల్ చైర్మన్ నాగేష్ షెట్కార్ ఆకస్మిక తనిఖీ
### కలిసికట్టుగా పని చేద్దాం.. ఆదర్శ మున్సిపాలిగా తీర్చిదిద్దాం





నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ నాగేష్ షెట్కార్ శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్ల దుస్థితి, మురికి కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలను పరిశీలించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని, డ్రైనేజీ నిర్మాణ పనులు, రోడ్ల మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడమే ఖేడ్ ఆదర్శ మున్సిపాలి గా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో 9.వ వార్డ్ కౌన్సిలర్ బాణా పురం రాజు, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకల్లో సైన్స్ టీచర్లకు సత్కరణ
### నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు: బైండ్ల కృష్ణ



నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజకవర్గం పరిధిలోని మానూర్ మండలంలో ఉన్న బోరంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ స్వామి సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ బోధిస్తున్న ఉపాధ్యాయులు టి. నర్సింహులు,జగదీష్ కుమార్ లను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు: బైండ్ల కృష్ణ మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు, సైన్స్ పట్ల ఆసక్తి కలిగించేందుకు ఈ ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.జాతీయ సైన్స్ దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ, శాస్త్రం మన జీవితంలో ఎంతో కీలకమని, సమాజ అభివృద్ధికి శాస్త్రీయ ఆలోచన ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు విజ్ఞానశాస్త్రంపై అవగాహన పెంపొందించేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో సైన్స్ పట్ల మరింత ఆసక్తి కలిగించాలనే లక్ష్యంతో ఈ సన్మానం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందం పాఠశాల విద్యార్థి విద్యార్థులు ఉన్నారు.

## శాంతినికేతన్ లో సైన్స్ దినోత్సవం



సదాశివపేట ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి : పట్టణంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయం ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మాలిపటేల్ అరవిందశ్రీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి రంగం కూడా సైన్స్ పై ఆధారపడి జీవనం సాగిస్తుంది ఇలాంటి సందర్భంలో ప్రతి విద్యార్థి కూడా సైన్స్ యందు మక్కువ పెట్టి శాస్త్రజ్ఞులే కావాలని లేదు ,సామాన్య జ్ఞానం కూడా సంపాదించాలి అన్నప్పుడు సైన్స్ పై ప్రతి విద్యార్థికి మక్కువ పెంచాలి అని అన్నారు. ఎందరో సైంటిస్టుల త్యాగం ఈరోజు జాతీయ భద్రతా విషయాల్లో కానివ్వండి ,ఆరోగ్య విషయాల్లో కానివ్వండి అనేక కొత్త పద్ధతుల ద్వారా లబ్ధి పొందుతున్నాం. మనం కూడా వారిలా మంచి సైన్స్ పరిజ్ఞానాన్ని సంపాదించి దేశ అభ్యుదయానికి కృషి చేయాలని అన్నారు . విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరికారులను ప్రయోగాలను పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ప్రత్యేకంగా తిలకించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి కళ్లు దేవుడి మాన్యాల మీద పడ్డాయి
## విశాఖ శారద పీఠం,రాజశ్యామల ఆలయాన్ని కూల్చేందుకు రేవంత్ కుట్ర

### పోలీసులు,రెవెన్యూ అధికారులతో భయాందోళనలు సృష్టిస్తున్నారు
### రేవంత్ రెడ్డి అల్లుడి క్రషర్ దందా కోసం దేవుడి భూములను లాక్కుంటారా..
### కేసీఆర్ ఆనవాళ్లు చెరపడం అంటే..గుళ్లు,గోపురాలు కూల్చడమేనా..
### ఆలయానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది:మాజీ మంత్రి హరీష్ రావు



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి28 (నేటి శుభోదయ):కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు,మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి,బీఆర్ఎస్



డెప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీష్ రావు మండిపడ్డారు.కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం,రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ,పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీష్ రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.హరీష్ రావు ప్రభుత్వానికి చురకలు..వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైంది.అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు,మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారింది.2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాం.పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1కోటి 5 లక్షలు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు.అలాగే హెచ్ఎండీఏ కు రూ.23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారు.ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల,నిత్య అన్నదాన సత్రం,వేద పాఠశాల నిర్మించారు.హైకోర్టు న్యాయమూర్తులు,అధికారుల సమక్షంలో పెద్ద స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్ఠా కార్యక్రమం జరిగింది.అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయి.హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు,లక్షలాది మంది భక్తులు ఉన్నారు.కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ..కేసీఆర్ కట్టిన గుళ్లు,గోపురాలు,మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశం..హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు,ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు.నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప,నిర్మాణం లేదా..వాటర్ వర్క్స్ కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోంది.వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా..సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239,240లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా,వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా..ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి,మేనల్లుళ్లకు,వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారు.సమాచార హక్కు చట్టం కింద నేనే స్వయంగా అడిగితే ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఇది.10 ఎకరాలు ఇస్తే వాళ్లు 17 ఎకరాలు కబ్జా పెట్టారు.ఓపెన్ ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవి. కానీ లోపల లోపల నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు.హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ఓఆర్ఆర్ కు కిలోమీటరు లోపల ఎలాంటి క్రషర్లు ఉండకూడదు.కానీ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఇక్కడ ఏకంగా 5 రెడీమిక్స్ ప్లాంట్లు,క్రషర్లు పెట్టించారు.పక్కన ఉన్న బిల్డర్లంతా తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని,లేకపోతే అనుమతులు ఇవ్వమని బెదిరిస్తూ దందా చేస్తున్నారు.అల్లుడికి వ్యాపారం చేసుకోవడానికి 17 ఎకరాలు ఇస్తావు కానీ..హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారద పీఠానికి ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా.. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే నీ ధర్మమా..తక్షణమే ఆ అక్రమ క్రషర్లను క్యాన్సిల్ చేయాలి.కనీసం నోటీసులు ఇవ్వకుండా నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, ఎంఆర్వోలు వచ్చి ఆలయం వద్ద పీఠాధిపతిని, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తారా..క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ఈ ప్రభుత్వానికి లేదా..ఉదయం నేను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ,తహసీల్దార్ అందరూ పారిపోయారు.దొంగల్లా దాక్కోవాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చిందన్నారు.ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు.దేవాలయంలో ఏళ్ల



తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు,ధైర్యం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారు.స్వామీజీ గారు వాగ్వాదానికి దిగాక అరగంట తర్వాత పూజకు అనుమతించారు.కేసీఆర్ ఆనవాళ్లని చెప్పి రైతుబంధు,కేసీఆర్ కిట్,ఫీజు రీయింబర్స్మెంట్ బంద్ చేసినావు..ఇప్పుడు గుళ్లను కూడా వదులుతలేవు.దేవుని మీద పడ్డవాడు ఎవడూ బాగుపడలేదు..నీకేదో పోయేగాలం దాపురించింది,ఆ దేవుడి శాపం నీకు తప్పక తగులుతుంది. క్యాబినెట్‌లో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు దయచేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి ఈ దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా కాపాడాలి.లేనిపక్షంలో ఈ దేవాలయ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుంది.బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే.ఎంత దూరమైనా పోరాడుతాం తప్ప రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వం అని మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేశారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: టైలర్స్ డే ను పురస్కరించుకుని జన్ శిక్షణ సంస్థాన్ లో టైలర్స్ డే కేక్ కటింగ్ చేసిన ఖమ్మం జిల్లా జె యస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ. స్థానిక ఖమ్మం పట్టణం సాంబానినగర్ నందు జె యస్ యస్ సబ్ సెంటర్ లోని టైలరింగ్ టీచర్ నవిత శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాధాకృష్ణ, స్రవంతి టీచర్, లబ్ధిదారులు పాల్గొన్నారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ టైలర్స్ డే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 27తేదీన జరుపుకుంటారన్నారు. ఈ రోజు దర్జీలు (టైలర్లు) చేసే కృషిని గుర్తించి, వారికి గౌరవం తెలిపే ప్రత్యేక దినంగా భావిస్తారన్నారు. దర్జీల ప్రతిభను, నైపుణ్యాన్ని గౌరవించడం,ఫ్యాషన్ మరియు దుస్తుల రంగంలో వారి పాత్రను గుర్తించడం, సమాజంలో వారి కృషికి కృతజ్ఞతలు తెలియజేయడం మనకు సరిపోయే విధంగా బట్టలు కుట్టి అందంగా తయారు చేయుటలో ప్రధాన భూమికను పోసిస్తారు అన్నారు. అంతేకాక పెళ్లిళ్లు, పండుగలు, ప్రత్యేక వేడుకల కోసం ప్రత్యేక దుస్తులు తయారు చేస్తారు. ఫ్యాషన్ డిజైనింగ్ రంగానికి పునాది వేసిన వారు టైలర్స్ అందుకని దర్జీలను సత్కరించడం వారి పనిని సోషల్ మీడియాలో పంచుకోవడం చిన్న కార్యక్రమాలు నిర్వహించడం వారికి బహుమతులు ఇవ్వడం దర్జీలు మన దైనందిన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. వారి కృషి లేకుండా మన దుస్తుల అందం అసంపూర్ణం.అందుకని టైలర్ యొక్క అవశ్యకత చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమం లో జె యస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ, టైలరింగ్ టీచర్ నవిత,బ్యూటిషన్ టీచర్ స్రవంతి, పుల్లచారి, రమేష్, విజయ్ కుమార్ మరియు ట్రైనింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.




## యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి
### ఫిబ్రవరి 18వ తేదీన మొదలైన బ్రహ్మోత్సవాలు 28 వ తేదీ వరకు కొనసాగాయి...



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28( నేటి శుభోదయ)చివరి రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు ఆలయ అర్చకులు... .స్వయంభూ నరసింహుడికి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు, పారాయణలు, పంచసూక్త పఠనలతో అష్టోత్తర శతఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు.... ప్రధాన ఆలయం లో 108 కలశాలను వరుసగా పేర్చి వేదపండితుల మంత్రోచ్చారణలు, పారాయణీకుల పారాయణాలు,యజ్ఞీకులు రుత్వికుల మూలమంత్ర, మూర్తిమంత్ర హోమాలు, జపాల మధ్య, మంగళ వాయిద్యాల హోరు నడుమ కలశాలకు ప్రత్యేక పూజలు చేశారు...అనంతరం 108 కలశాల్లో ఉన్న మంత్రజలంతో లక్ష్మీ నరసింహుడికి అభిషేకం నిర్వహించారు...అష్టోత్తర శత ఘటాభిషేకం లో ఎండోమెంట్ డైరెక్టర్ హనుమంత రావు,ఆలయ ఈఓ భవాని శంకర్,ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి,ఆలయ అధికారులు,భక్తులు పాల్గొన్నారు..



## మంత్రి సీతక్క ను కలిసిన నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎనిమిదవ రోజు శిక్షణా తరగతులకు విచ్చేసిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖా మాత్యులు ధనసరి అనసూయ(సీతక్క)ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల ఎనిమిదవ రోజున శనివారం శిక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా,మండలంలోని మదనపల్లి గ్రామంలో ఉపాధిహామీ కార్మికులతో కలిసి పనిచేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు శిక్షణలో భాగంగా వికారాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో కలిసి పనిచేసి కార్మికుల కష్ట సుఖాలు, ఉపాధి హామీ పథకం అమలుతీరు దాని ఆవశ్యకత గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి,జనగాం జిల్లా అధ్యక్షురాలు దమయంతి , కృష్ణా జిల్లా అద్యక్షులు బుల్లిబాబు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాల నందికందిలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల
### ఎన్.శంకర్,మండల విద్యాధికారి,



సదాశివపేట ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి : మండలములోని నందికంది ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.స్వయం పరిపాలన దినోత్సవంలో డీఈవో గా బి.భరత్,ఎంఈఓ గా యశస్విని,కాంప్లెక్స్ హెచ్ఎం గా అబ్దుల్లా, హెచ్.ఎం గా వికాస్,ఓఎస్ గా వై.భరత్ మిగతా కొందరు విద్యార్థులు టీచర్స్ గు వ్యవహరించారని తెలిపారు, అనంతరం ముగింపు కార్యక్రమం పాఠశాల హెచ్.ఎం. బసవయ్య అధ్యక్షతన జరిగిందని, ముఖ్య అతిథిగా తాను మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి, ఉన్నత స్థానంలో ఉండాలని, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసిఛైర్పర్సన్వి.హంసమ్మ, ఉపాధ్యాయులు నారాయణ,వెంకటేశ్వర్, సుదర్శనం,సిఆర్పిలు రాజేశ్వర్, ఝాన్సీరాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలు




రాజేంద్రనగర్,ఫిబ్రవరి28(నేటి శుభోదయ):విద్యానికేతన్ హై స్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న సందర్భాన్ని ఎంతో గొప్పగా విద్యార్థులు చూపించడం జరిగిందని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు.శనివారం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ విద్యానికేతన్ హై స్కూల్లో నేషనల్ సైన్స్ డే (జాతీయ విజ్ఞాన దినోత్సవం) వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారని ఆయన అన్నారు.విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు.పర్యావరణ పరిరక్షణ,సౌర శక్తి,కాలుష్య నివారణ,రోబోటిక్స్ వంటి అంశాలపై విద్యార్థులు తయారు చేసిన నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.పాఠశాల ల్యాబ్లో విద్యార్థులు చిన్న చిన్న ప్రయోగాలను స్వయంగా చేసి చూపిస్తూ,వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను




వివరించారు.సైన్స్ మన నిత్య జీవితంలో ఎంత ముఖ్యమైనదో,మూఢనమ్మకాలను వదిలి శాస్త్రీయ దృక్పథాన్ని ఎలా అలవర్చుకోవాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కాటేదాన్ డివిజన్ బి పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ప్రశంసా పత్రాలు,బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయని,భవిష్యత్తులో వీరంతా గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏం.ఈ.ఓ శంకర్ రాథోడ్,కాటేదన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రాజ్ యాదవ్,వెంకటరమణ,ఉప్పల్ శ్రీను,రామకృష్ణ,జె సునీల్,సింహాద్రి,అనిల్,రిషి,బొంబాయి రవి,అశోక్ కుమార్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

### పదవీ విరమణ పొందిన ఎస్బి ఎస్సై సూర్యనారాయణను

### ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ శనివారంతో పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. 37 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన సూర్యనారాయణ సేవలు ప్రశంసనీయం అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు.గత 37 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ ఎస్పీకి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి,ఏఓ మంజ్యా నాయక్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం

### రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావాలి

### జగ్గారెడ్డి- టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్



సంగారెడ్డి ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి : సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నాయకత్వంలో పదేళ్ల యుపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ఈ దేశం లో ని గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా నిలబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది సమాచార హక్కు చట్టాన్ని తెచ్చి దేశ ప్రజలకు ప్రతీ ప్రభుత్వ వ్యవస్థ జవాబుదారీ గా ఉండేలా, ప్రతీ సమాచారాన్ని ప్రజల ముందు ఉంచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నష్టపోతుందని తెలిసినా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన చరిత్ర సోనియా గాంధీ, రాహుల్ గాంధీలది ఉమ్మడి రాష్ట్రం లో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాం లో ఐఐటి హైదారాబాద్ ను సంగారెడ్డి లో ఏర్పాటు చేసిన ఘనత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలది నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం తో పాటు ఇక్రిశాట్, బిహెచ్ఈఎల్, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ ( ఏద్దు మైలారం) పఠాన్ చేరు లో బిడిఎల్, ఐడిపిఎల్ లాంటి ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంస్థలను తెలంగాణ ప్రాంతం లో ఏర్పాటు చేసిన చరిత్ర రాహుల్ గాంధీ ముత్తాత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, నాయనమ్మ ప్రధాని ఇందిరా గాంధీ లది ఈ దేశం లోని యువతి యువకులకు 18 ఏళ్ల కే ఓటు హక్కు కల్పించి వారి ఎదుగుదలకు అవకాశం కల్పించింది ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ లే ఈ దేశం లో ని యువతి యువకుల ఉద్యోగాల కల్పన కోసం ఐటి రంగాన్ని ప్రవేశ పెట్టి ఐటి రంగాన్ని అభివృద్ధి చే యడమే కాకుండా ఈనాడు మనం ఉపయోగిస్తున్న సెల్ ఫోన్ ల కు బీజం అనాడు రాహుల్ గాంధీ నాన్న , మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ తెచ్చిన టెలికాం విప్లవమే కారణం ఈరోజు ఫలితాలు అనుభవిస్తున్న ఈనాటి యువతి యువకులు ఈ విషయాన్ని గ్రహించండి అందుకే ఈ దేశం ఉద్యోగ, వ్యవసాయపరంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావాలి. ఈ దేశ ప్రజలు రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలి

## ఏమీ పక్షుల అందాలు......





ఏన్కూరు, (ఎమ్మెస్ గోపాలరావు ,నేటి శుభోదయ)::: ప్రకృతి అందాలకు



పక్షులు ఒక అలంకారంగా మారుతుంది. కొంగల రెక్కల చప్పుడు చేస్తూ లేచినప్పుడు ప్రకృతి అందాలు అదుర్స్. ఒకేసారి పక్షులు ఎగురుతూ ఉంటే... ఆ అందాలే వేరు. పచ్చని ప్రకృతి పై వాలిన పక్షులు అందాలను "నేటి శుభోదయ" విలేఖరి ఆస్వాదిస్తూ కెమెరా లో బంధించారు.

## దత్తగిరి మహారాజ్ వార్షిక పాదయాత్ర

### బెల్లాపూర్ నుండి దత్తాత్రేయ మందిరానికి చేరుకుంది

### జగద్గురు మహాయోగి, దత్తగిరి ఆశ్రమ వ్యవస్థాపకులు దత్తగిరి మహారాజ్






నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ మందిరానికి గురువారం దత్తాత్రేయ పల్లకి చేరుకుంది లోక కళ్యాణం కోసం జన్మించిన సత్పురుషులు, జగద్గురువులు, మహాయోగి, దత్తగిరి ఆశ్రమ వ్యవస్థాపకులు దత్తగిరి మహారాజ్ వార్షిక ఉత్సవం 47వ అమర తిథి సందర్భంగా నిర్వహించే 37వ పాదయాత్ర (రథయాత్ర) వైభవంగా ప్రారంభమైంది. ఆయన జన్మస్థలమైన మానూర్ మండలం పరిధిలో బెల్లాపూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభతో ప్రారంభమై. గురువారం రాత్రి 8:45 గంటలకు నారాయణఖేడ్ దత్తాత్రేయ మందిరానికి చేరుకుంది ఆశ్రమంలో గణపతి పూజ, దత్తాత్రేయ స్వామి పాదపూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, భజన సంకీర్తనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. అనంతరం భక్తులు ఆలయ వాతావరణాన్ని ఆరాధనతో నింపారు. శుక్రవారం ఉదయం 6:23 గంటలకు ఉదయం నారాయణఖేడ్ మందిరం నుండి రథయాత్ర పల్లకి సేవ బయలుదేరి మీదుగా నారాయణఖేడ్ దత్తగిరి ఆశ్రమానికి తిరుగు ప్రయాణం అయింది. పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ మందిరానికి చేరుకుంది. పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్ధి పురుషులు 1008 సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ ఆధ్వర్యంలో గిరి బృందం గ్రామాల్లో ఘన స్వాగతం పొందింది. మహిళలు, చిన్నారులు కలశాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మహాశెట్టి కాశీనాథ్ పటేల్, ముత్యాల మహేష్ కుమార్ (టీచర్) ముత్యాల సురేష్ కుమార్, మహాశెట్టి శివ్ లింగ్ పాటిల్, ముత్యాల కిషోర్, దీపక్ టీచర్, తదితరులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## జడ్.పి.హెచ్.ఎస్ ఆరెందలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించిన సైన్స్ ప్రదర్శన



మంథని,ఫిబ్రవరి-28 నేటి శుభోదయ: మంథని మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఆరెంద పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ నమూనాలు, పరికరాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పరమాణు నిర్మాణం, మానవ శరీర భాగాలు, విద్యుత్ వలయం, సహజ సూచికలు, సహజ ఆమ్ల--క్షార పరీక్షలు, రక్షిత మంచినీటి సరఫరా వంటి అంశాలపై నమూనాలను తయారు చేసి వివరించారు. ప్రతి నమూనా ద్వారా శాస్త్రీయ అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరణ ఇచ్చారు. పదవ తరగతి విద్యార్థిని ఆర్. అక్షిత మానవ శరీర భాగాలు, వాటి పేర్లు, పనితీరు, వాటికి సంక్రమించే వ్యాధులు, అవి సక్రమంగా పనిచేయకపోతే



కలిగే నష్టాలపై స్పష్టంగా వివరించడం అందరినీ ఆకట్టుకుంది. ఆమె చేసిన వివరణ విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని మరింత పెంచింది. ప్రదర్శన ప్రారంభించిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు మాట్లాడుతూ... విద్యార్థులు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనించడం, ప్రశ్నించడం నేర్చుకున్నప్పుడే వారిలో శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. శాస్త్ర విజ్ఞానం దినసరి జీవితంలో ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ సందర్భంగా సిఆర్పి మల్లన్న మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తార్కికంగా ఆలోచించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. శాస్త్రం ద్వారా సమస్యలను విశ్లేషించే నైపుణ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి. సువార్త, ఏ. మమత, కే. శ్రీవాణి, పి. పద్మజ, జి. శ్రీలత, ఎండి. గియాసుద్దీన్ పాల్గొన్నారు.

## షైన్ ఇండియా స్కూల్ లో ఉత్సాహంగా సైన్స్ డే వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల రాపర్తినగర్ లోని షైన్ ఇండియా స్కూల్ లో ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సైన్స్ ఎక్స్పో ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునకొల్లు నీరజ, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం కాంతారావు, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ పునకొల్లు నీరజ మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఎక్స్పో లు పిల్లలలో అంతర్గతంగా దాగివున్న నైపుణ్యాలను, సృజనాత్మకత ను పెంపోందిస్థాయని తద్వారా వారిలో



ఆత్మస్థైర్యం పెరుగుతుంది అని పేర్కొన్నారు. పాఠశాల లో చదువుతున్న 335 మంది విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్ట్ లను ప్రదర్శించి వాటి ప్రధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్, కరెస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రాజెక్ట్ లను సందర్శించి రేటింగ్ ఇవ్వడం జరిగింది.

## ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 28:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం జైత్వారం గ్రామానికి చెందిన బైరు సుదర్శన్ రెడ్డి అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో గా నిధులు నిర్వహించడం జరుగుతుంది . జన్మదిన సందర్భంగా గ్రామ పెద్దలు నాయకులు ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డికి శాల్వాతో సన్మానించి కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళ ఉండాలని భగవంతుని వేడుకుంటున్నట్టుగా తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో.. ఓర్సు వెంకటేష్, ఇటీకాల ముత్యం రెడ్డి, అయిల్లా దేవేందర్ గౌడ్, ఎర్రబైరు విష్ణు వర్ధన్ రెడ్డి, ఓర్సు శ్రీను, అయిల్లా రాము గౌడ్, బైరు రామ్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమే




ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూర్ మండల కేంద్రంలోని హరిజనవాడ పాఠశాలలో పనిచేస్తున్న ఎం నాగేశ్వరరావు పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే ని, పదవీ విరమణ సమయంలో సమాజానికి సేవ చేయాలని పలువురు కోరారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు నాగేశ్వరావు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మాజీ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు కూరాకుల సైదయ్య, ఏన్కూర్ పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు భానోత్ గోపి, ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి సురేష్, మండల అసోసియేటెడ్ అధ్యక్షులు కిరణ్, సీనియర్ నాయకులు మోతిలాల్, శ్యామల ,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఇప్పటివరకు సర్వేలో ఖమ్మం జిల్లాకు చెందినవారు 522, ఇతర జిల్లాలకు చెందినవారు 107, ఇతర రాష్ట్రాలకు చెందినవారు ముగ్గురు

### అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### సంబంధించిన వ్యక్తులు సర్వేకు సహకరించాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

### - మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్

### నేటి పౌరులే రేపటి తరానికి భవిష్యత్తు



నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 నేటి శుభోదయ: ఖేడ్ పట్టణంలోని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మన్మధ కిశోర్ గారి ప్రోత్సాహంతో విద్యార్థులు వివిధ శాస్త్రీయ ప్రయోగాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్ హాజరై విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలు, ప్రయోగాలను స్వయంగా వీక్షించి అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉపాధ్యాయులు చంద్రశేఖర్,రాజశేఖర్ మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్,,గ్రాఉజూ చైర్మన్ మారుతీ రెడ్డి, చామకురా పాండు, జగదీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి! సర్పంచ్ శేఖర్ యాదవ్

### ప్రధాన రహదారిపై కరెంటు స్తంభాలను తొలగించాలని కరెంట్ ఏఈకి విన్నతి

### బద్నాపూర్ గ్రామస్తుల కోరిక మేరకు వెంటనే స్పందించిన

### తలకొండపల్లి సర్పంచ్ సమస్య పరిష్కారానికి కృషి

### తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలోనీ ప్రధాన రహదారిపై రోడ్డు మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాలను అదేవిధంగా గ్రామంలో ఉన్న ఐరన్ స్తంభాలను తీసివేయవలసిందిగా తలకొండపల్లి విద్యుత్ శాఖ అధికారి (కరెంట్) (ఏఈ ) గ్రామ సర్పంచ్ పట్టికల శేఖర్ యాదవ్ విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం తలకొండపల్లి గ్రామపంచాయతీ లోని బద్నాపూర్ గ్రామ రోడ్డు గుంతల మయంగా ఏర్పడడంతో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు కంప చెట్లు, రోడ్డుపై గుంతలు ఉన్న దగ్గర మట్టిని పోయించి మరమ్మతులు చేపట్టిన.తలకొండపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఉప సర్పంచ్ నుకం కోటీశ్వర్ పంచాయతీ కార్యదర్శి సత్యం వార్డు సభ్యులు లక్ష్మీకాంత్ జంగయ్య విఠల్ దేవేందర్ మైసయ్య నరసింహ వెంకటయ్య రవి మల్లేష్ నరసింహ బద్నాపూర్ వాస్తవ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## పద్మశాలి సేవా సంఘం-1 ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

### పట్టణ పద్మశాలి సంఘం - 1 అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం



సదాశివపేట ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్లకు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పట్టణ పద్మశాలి సేవా సంఘం-1 అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలో గెలుపొందిన పద్మశాలి కౌన్సిలర్లకు మరియు చైర్మన్ , వైస్ చైర్మన్ లకు సన్మానించడం జరుగుతుందని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి 7 దైవాల అధ్యక్ష, కార్యదర్శులు మరియు పద్మశాలి బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం కోరడం జరిగింది.

## పురపాలక కార్యాలయంలో మున్సిపల్ నూతన పాలకవర్గంచే కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం(నేటిశుభోదయ)ఫిబ్రవరి 28.: భీంగల్ పట్టణంలోని పురపాలక కార్యాలయం నందు శనివారం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్ధిదారులకు కార్యాలయం నందు నూతన చైర్ పర్సన్ శ్రీమతి బొదిరె నాగమణి స్వామి, కౌన్సిలర్లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో 28 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వ వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కులు తొందరగా వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సంతి లతనరయ్య. కమిషనర్ గోపు గంగాధర్. కౌన్సిలర్లు సందీప్, తోట సతీష్, అంజుమ్, సంగ్య నాయక్, పర్స కుశలత అనంతరావు, నీలం రవి, బోదిరే లావణ్యనరయ్య, మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# ఘనంగా రియాన్ష్ గౌడ్ జన్మదిన వేడుకలు




నేటిశుభోదయ:తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం బిజెపి యువ నాయకుడు తిరుమణి రవి గౌడ్ కొడుకు రియాన్ష్ గౌడ్ 2వ జన్మదిన వేడుకలు తిరుమని కాండయ్య గౌడ్ నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదిన వేడుకలకు రియాన్స్ కుటుంబ సభ్యులు గ్రామ యువకులు, ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి రియాన్స్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుమణి రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, నరసింహ ముదిరాజ్, రిపోర్టర్ విజయ్ యాదవ్,రవి గౌడ్ కుటుంబ సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్ కి కంప్యూటర్ ప్రింటర్ డొనేట్ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి




నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం ఎల్గోయ్ గ్రామం చెందిన కాంగ్రెస్ నాయకులు దాత సైమన్ ఆధ్వర్యంలో స్వంత గ్రామ నీకి తన వంతుగా సహాయంగా విద్యార్థులకు ఉపయోగం పడే కంప్యూటర్ మరియు ప్రింటర్ నీ పిల్లల మనో విజ్ఞానం కోసం శనివారం జూషితీ చేతులమీదుగా స్కూల్ సిబ్బందికి అందచేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కి స్కూల్ హెచ్ఎం ప్రసాద్ శాలువాతో ఘనంగా సన్మానించరు. వారితో దీంగబెర్ రెడ్డి మండలం నాయకులు. శివాజి రావు పాటిల్.ఆంజనేయలు ఉపసర్పంచ్.బలరాం పటేల్ .సైమన్. అశోక్ పాటిల్. మల్లేష్. రాజు యాదవ్..విఠల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్. లక్ష్మ రెడ్డి. గోపాల్ రెడ్డి.స్కూల్ స్టాప్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్యామల దేవి కళాశాలలో.. "అర్ధ మంథనం" ఇంటర్ -కాలేజియేట్ క్విజ్




హైదరాబాద్, ఫిబ్రవరి 28: **(నేటి శుభోదయ):** శ్రీమతి ఎ. శ్యామల దేవి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో శనివారం బర్కత్‌పురా లోని కళాశాలలో ఆర్థిక విధానాలు, ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెట్ పరిణామాలపై విద్యార్థుల అవగాహనను పెంపొందించే లక్ష్యంతో –2026 కేంద్ర బడ్జెట్ పై ఇంటర్ –కాలేజియేట్ క్విజ్ పోటీ అయిన "అర్థ మంథనం"ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, వారు కీలకమైన బడ్జెట్ ముఖ్యాంశాలు మరియు జాతీయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంసనీయమైన అవగాహనను ప్రదర్శించారు. ఈ క్విజ్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్‌లోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. రాఘవేంద్రరావు నిర్వహించారు. విశ్లేషణాత్మక ఆలోచన, జట్టుకృషి మరియు సమాచార చర్చను ప్రోత్సహించే ఇంటరాక్టివ్ రౌండ్ల ద్వారా పాల్గొనేవారిని నిమగ్నం చేశారు. శ్రీమతి బి. లావణ్య కుమారి, ప్రిన్సిపాల్ ఈ చొరవను అభినందించారు. బాధ్యతాయుతమైన పౌరులను రూపొందించడంలో విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు, మరియు పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లతో వారు చురుకుగా పాల్గొన్నందుకు ప్రశంసలు లభించాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి. వసుంధర, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ దీపా నాయక్, శిరీష, ఇతర అధ్యాపక సభ్యులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.



# ఇంటర్ రెండవ సంవత్సర ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతం

## ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన



మంథని/పెద్దపల్లి ఫిబ్రవరి-28 నేటి శుభోదయ: జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఆంగ్ల భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4748) మంది హాజరు కావాల్సి ఉండగా, (4668)మంది హాజరు కాగా,(80) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 98 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ను సవరించాలి

## వై. యాకయ్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు




మంథని, ఫిబ్రవరి -28 నేటి శుభోదయ: మంథని ఫ్రెండ్స్ క్లబ్ హాల్లో శనివారం సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టాలు తప్పిన బడ్జెట్ బండి. ప్రజలపై భారాలు అనే అంశంపై సదస్సు జరిగింది సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై.యాకయ్య ప్రముఖ న్యాయవాది కే రగోతంరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద రాజేందర్ బూడిద గణేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వై యాకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక కర్షక వ్యతిరేక బడ్జెట్ అని కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ అని అన్నారు వ్యవసాయ రంగానికి అరకొర నిధులు కేటాయించారని విద్య వైద్యానికి మొండిచేయి చూపారని కార్మిక కర్షకులకు తీవ్రమైన అన్యాయం చేశారని విమర్శించారు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జిరాంజి పథకాన్ని తీసుకువచ్చారని ఈ పథకానికి రెండు లక్షల 50 వేల కోట్లు కేటాయించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తే ఆ దిశగా నిధులు కేటాయించకుండా ఉపాధి హామీలో రెండు పూటల ఫోటో యాప్ తో పాటు అనేక షరతులు విధించి ఉపాధి హామీని పేదవానికి అందకుండ చేస్తుందని విమర్శించారు ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి మార్చి నెల మాసంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రజలను కలుస్తూ జిరాంజి పథకం రద్దుకై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు కార్మికులకు కష్టజీవులకు పేద ప్రజలకు వ్యతిరేకమైన కేంద్ర బడ్జెట్ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేప చెట్టు రాజన్న, ఆర్ల సందీ, గొర్రెంకల సురేష్ ,బెజ్జంకి డిగంబర్, ననుబోతుల సత్యం, కార్మిక రైతులు పాల్గొన్నారు.

# "ఇంపీరియల్ ఇగ్నైట్" - యువత ప్రతిభకు వేదిక




ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా ఇంపీరియల్ ఇగ్నైట్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, డిప్లమా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా తత్వం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, రానున్న రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక విప్లవం మరింత వేగంగా ముందుకు సాగుతుందని, విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని సూచించారు. నూతన



ఆవిష్కరణలు, స్టార్టప్ ఆలోచనలు, సృజనాత్మకతతో ముందుకు సాగితేనే గ్లోబల్ స్థాయిలో గుర్తింపు సాధించగలరని తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా, కలలు కనండి, ఆ కలలను నిజం చేసుకునే దిశగా కృషి చేయండి అనే సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని నిర్వాహకులు సూచించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయడం ప్రతి విద్యార్థి బాధ్యత అని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు, దీనికి అనుగుణంగా విద్యార్థుల కి కావాల్సిన అన్ని అత్యాధునిక ల్యాబ్స్ ఏర్పాట్లు కళాశాలలో చేసాము అని అన్నారు. కలశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని, దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం,




ఆవిష్కరణలు, పరిశోధనల ద్వారా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించగలరని తెలిపారు. దేశ అభివృద్ధి దిశగా యువత తమ జ్ఞానం, నైపుణ్యాలు, సృజనాత్మకతను వినియోగించుకోవాలని సూచించారు. బాధ్యతాయుత పౌరులుగా మారి సమాజానికి సేవ చేయడం ప్రతి విద్యార్థి ధర్మమని, తమ ప్రతిభతో భారతదేశాన్ని ప్రపంచ వేదికపై ఉంచాలి అని,దేశ ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఆర్టిఫిషల్ ఇంటెజెన్సీ లో అవార్డు అందుకున్న తాల్లూరి పల్లవి ని ఆదర్శగా తీసుకోవాలి అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ శాస్త్రం దేశ అభివృద్ధికి మూలాధారం అని, యువత సైన్స్, టెక్నాలజీ రంగాల్లో నైపుణ్యాలు సాధించాలని, విద్యార్థులు వారు చదువుతున్న సబ్జెక్టుతో పాటు ప్రాక్టికల్ అనుభవం కూడా కలిగి ఉండాలని అన్నారు. పాఠ్యపుస్తక




జ్ఞానం మాత్రమే కాకుండా ప్రయోగాత్మక నైపుణ్యాలు, ఇండస్ట్రీ అవగాహన ఉంటే భవిష్యత్తులో ఉద్యోగ సాధనలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాల వైపు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ జె. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు నేటి నుంచే సాంకేతిక మార్పులకు సిద్ధంగా ఉండాలని, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని చెప్పారు. ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే నిరంతర అభ్యాసం అవసరమని పేర్కొన్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో టెక్నికల్ సెషన్లు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, ఇన్నోవేషన్ చర్చలు, మోటివేషనల్ స్పీచులు, సంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ఎలక్ట్రికల్ విభాగం అధిపతి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, సురేష్ పాల్గొన్నారు.

# గ్రామీణ స్వరానికి జాతీయ ముద్ర....

## బాసంపెల్లి నరేష్ గానయాత్రకు గర్వకిరీటం......

నేరేడ్ మెట్ , ఫిబ్రవరి 25: **(నేటి శుభోదయ):** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం వావిలాల గ్రామానికి చెందిన యువ గాయకుడు బాసంపెల్లి నరేష్ గ్రామీణ వేదికల నుంచి జాతీయ స్థాయి గుర్తింపువరకు ఎదిగి స్వరప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. పట్టుదల, సాధన, సంగీతంపై అపారమైన ప్రేమతో ఆయన నిర్మించుకున్న ఈ గానయాత్ర, గ్రామీణ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

### బాల్యంలోనే మొదలైన స్వర సాధన


1992 ఆగస్టు 11న సారమ్మ--వెంకన్న దంపతులకు జన్మించిన నరేష్ చిన్ననాటి నుంచే సంగీతంపై మక్కువ పెంచుకున్నారు. పాఠశాల దశలోనే సభలు, వార్షికోత్సవాలు, జాతీయ పండుగల సందర్భంగా దేశభక్తి గీతాలను ఆలపిస్తూ ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ప్రశంసలు అందుకున్నారు. "గాంధీ పుట్టిన దేశం", "మన దేశం భారతదేశం" వంటి గేయాలను హృదయానికి హత్తుకునే రీతిలో పాడి చప్పట్ల వర్షం కురిపించారు. ఆ వయసులోనే ఆయన గాత్రంలో ఉన్న గంభీరత, స్పష్టత అందరినీ ఆకట్టుకుంది.

### జానపద గీతాలకు జాతీయ స్థాయి ప్రతిధ్వని

గ్రామీణ వేదికలపై జానపద గీతాలను ఆలపిస్తూ నరేష్ తనదైన గుర్తింపును ఏర్పరచుకున్నారు. "ఎల్లిపాయసిగా మీద", "నెత్తి మీద నెలవంక", "సైలేంద్రి నీలవేణి" వంటి పాటలను ఆవేశభరితంగా ఆలపిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. స్థానిక జాతరలు, ఉత్సవాలు, సాంస్కృతిక పోటీల్లో వరుసగా పాల్గొని అనేక బహుమతులు అందుకున్నారు. జానపద సంగీతాన్ని ఆధునిక వేదికలపై వినిపించాలనే తపన ఆయన గానంలో స్పష్టంగా కనిపిస్తుంది.

### గద్దర్ సభతో కెరీర్‌కు కీలక మలుపు

వరంగల్‌లో నిర్వహించిన గద్దర్ స్మారక సభలో నరేష్ ఆలపించిన "ఆగిపోయే గుండెకు చిన్ని బంధాలను ఇచ్చిన ఓ బ్రహ్మ" గీతం విశేష స్పందన తెచ్చుకుంది. ఆ ప్రదర్శన తర్వాత సంగీత వర్గాల దృష్టి ఆయనపై పడింది. అదే ఆయన గానప్రస్థానంలో




మలుపుతిప్పిన ఘట్టంగా నిలిచింది. పెద్ద వేదికలపై అవకాశాలు లభించడానికి ఆ సభ కీలకంగా మారింది.

### అవార్డులు - రికార్డుల్లో స్థానం

నరేష్ ప్రతిభను గుర్తించిన ప్రముఖ నిర్మాత అంబికా కృష్ణ ఉత్తమ గాయకుడిగా సత్కరించారు. నేషనల్ కళాశ్రీ బిరుదు, బెస్ట్ సింగర్ అవార్డులు ఆయన గాన ప్రతిభకు గుర్తింపుగా నిలిచాయి. ఇటీవల తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన పేరును నమోదు చేయించుకుని మరో మైలురాయిని అందుకున్నారు. అదేవిధంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోనూ స్థానం సంపాదించడం విశేషంగా నిలిచింది. గ్రామీణ యువకుడిగా రికార్డుల పుస్తకాల్లో చోటు దక్కించుకోవడం ప్రాంతీయ ప్రజల్లో గర్వాన్ని నింపింది.

### కుటుంబం నుంచే కళా వారసత్వం


నరేష్ తండ్రి వెంకన్న యక్షగాన కళాకారుడిగా అనేక నాటకాలలో పాత్రధారణ చేసి ప్రేక్షకాదరణ పొందారు. ముఖ్యంగా "లవకుశ" నాటకంలో లక్ష్మణుడి పాత్రలో ఆయన నటన ప్రశంసలు అందుకుంది. కుటుంబంలోనే ఉన్న కళా వాతావరణం నరేష్ గాత్రంలో ప్రతిబింబిస్తోంది. సంగీతం, నాటకరంగం కలిసిన ఆ కళాస్ఫూర్తి ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.

### భవిష్యత్ లక్ష్యం - సినీ, టీవీ రంగాల్లో మరింత ఎత్తు

టీవీ సంగీత కార్యక్రమాలు, సినీ రంగంలో అవకాశాలు పొందాలని నరేష్ ఆకాంక్షిస్తున్నారు. జానపద గీతాలకు కొత్త రూపు ఇచ్చి విస్తృత ప్రేక్షకులకు చేరవేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. తన గాత్రశక్తి, క్రమశిక్షణ, కృషితో మరిన్ని జాతీయ వేదికలను అధిరోహించాలనే దిశగా సాధన కొనసాగిస్తున్నారు.

### ముగింపు

సాధారణ కుటుంబం నుంచి ప్రారంభమైన ఈ గానయాత్ర, పట్టుదలతో



కలలు కనగలిగితే విజయాలు సాధ్యమనే సందేశాన్ని అందిస్తోంది. గ్రామీణ ప్రతిభకు సరైన వేదిక లభిస్తే జాతీయ స్థాయిలో మెరవగలదనే దానికి బాసంపెల్లి నరేష్ జీవంత ఉదాహరణగా నిలుస్తున్నారు. స్వరమే ఆయుధంగా, సంకల్పమే బలంగా --- గానరంగంలో మరింత ఎత్తుకు నరేష్ అడుగులు వేస్తున్నారు.

# స్వర వీణావాణి - డా.సంధ్యారాణి

## రామదాసు సంకీర్తనలు, శివ స్తుతులతో ప్రాచుర్యం పలు వేదికలపై కచేరీలు



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొందాక ఖాళీగా వుండకుండా సంగీతమే వ్యాపకంగా సాధన చేస్తూ అదే ప్రపంచంగా భావిస్తూ పలు వేదికలపై వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ కచేరీలు చేస్తూ గుర్తింపు పొందుతున్నారు ఖమ్మం నగరానికి చెందిన డాక్టర్ ఆర్.సంధ్యారాణి. నిత్య పరిశోధకులు,సంగీత సాహిత్య శ్రేష్ఠులు,నడిచే మ్యూజియంగా ప్రఖ్యాతి గాంచిన డా.వివియల్ యన్ శర్మ సతీమణి సంధ్యారాణి. ఖమ్మం విద్యారంగంలో వృక్షశాస్త్రోపన్యాసకులిగా లబ్ధప్రతిష్టులైన రావులపాటి ఆత్మారాంరావు,సరస్వతి దంపతుల తనయ ఈమె. అధ్యాపకురాలిగా ఉద్యోగ విరమణ అనంతరం సంగీత సాధనపై దృష్టి సారించారు. ఈ క్రమంలో హేమ సౌందర్య,రాయప్రోలు సుబ్రహ్మణ్యం,డా.శశిశ్రీ వద్ద శాస్త్రీయ సంగీతాన్ని అవపోసన పట్టారు. పిమ్మట యల్వీయస్ ప్రసాద్ దగ్గర శాస్త్రీయ సంగీతంలోని మెళుకువలుతో పాటు వీణ తంత్రులను మీటే విధానాన్ని నేర్చుకున్నారు. దేశభక్తి,భక్తిగీతాలతో పాటు జానపద పాటలకు గాను లలిత సంగీతాన్ని పుసులూరి శ్రీలత వద్ద అభ్యసించారు. ఈ నేపథ్యంలోనే పొట్టి శ్రీరాములు తెలుగు



విశ్వవిద్యాలయం నుంచి లలిత సంగీతంలో మొదటి సంవత్సరం ఉత్తీర్ణులవడం జరిగింది. దీని ద్వారా గాత్ర ఉచ్చారణ,స్వర జ్ఞానం,భావయుక్తంగా ఆలపించడం ఆకళింపు చేసుకున్నారు. ఖమ్మం కళాక్షేత్రంలో జరిగే ప్రతి సాంస్కృతిక వేడుకకు డా.శర్మతో కలసి హాజరై సంగీత విభావరులను వీక్షించి ఆస్వాదించడంతో పాటు వేదికలపై గీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరిస్తుంటారు.



### కచేరీలతో లభించిన ప్రాచుర్యం

భద్రాద్రి రాముని కీర్తిస్తూ 400 కు పైగా సంకీర్తనలు రాసి తన భక్తిని చాటుకున్న పరమ భక్తాగ్రేసరుడు,రామ భక్తులలో అగ్రగణ్యుడైన వాగ్గేయకారుడు కంచర్ల గోపన్న(శ్రీ రామదాసు) జయంతి ఉత్సవాలు గత జనవరి నెల చివరిలో నేలకొండపల్లిలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉచిత సంగీతం నేర్పించే స్వర సుమార్చన బృందంతో కలిసి రామదాసు మందిరంలో సంధ్యారాణి స్వరార్చన చేసి ఆకట్టుకున్నారు. శివరాత్రిని పురస్కరించుకొని శ్రీ శివ సువర్ణమాల



స్తుతిని అత్యంత భక్తి ప్రవృతులతో ఆలపించిన తీరు ప్రశంసలందు కొంది. లయ బద్ధంగా,శృతి బద్ధంగా, రాగ యుక్తంగా, కర్ణపేయంగా పాడి ఆకట్టుకోవడం గమనార్హం. ఖమ్మం నగరంలోని బ్రాహ్మణ బజార్ లో గల శ్రీ శృంగేరి జగద్గురు మహా సంస్థానమైన శ్రీ భ్రమరాంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దీర్ఘ కచేరి చేసి గుర్తింపు పొందారు. సామాజిక మాధ్యమాలలో పలు భక్తి వీడియోల ద్వారా సంధ్యారాణి దర్శనమిస్తుంటారు. చక్కని వాచకం,భాషా స్పష్టత కలిగివున్న ఈమె వ్యాఖ్యానం కూడా శ్రోతలను ఆకట్టుకుంటుంది. కచేరి సందర్భాల్లో అన్యభాషా పదాలు దొర్లకుండా స్వచ్ఛమైన తెలుగులో వ్యాఖ్యానం చేయడం విశేషం. సంగీత సాధనకు, కచేరీలలో పాల్గొనడానికి కళల పట్ల అమితాసక్తిగల తన భర్త డా.శర్మ ప్రోత్సాహం,కృషి కారణమని,తమ ఇరువురి అభిరుచులు ఒకే విధంగా వుండడంతో తన సంగీత ప్రయాణం సజావుగా సాగుతోందని సంధ్యారాణి పేర్కొన్నారు. భవిష్యత్ లో డా.సంధ్యారాణి సంగీత యాత్ర ద్వారా ఖమ్మం ఖ్యాతి మరింతగా ఇనుమడించగలదని ఆశిద్దాం.

## త్రివేణి లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల ప్రముఖ విద్యా సంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు . ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ విజేత , భారత భౌతిక శాస్త్రవేత్త, శ్రీ సివి రామన్ ప్రపంచానికి అందించిన "రామన్ ఎఫెక్ట్" కి గుర్తుగా ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారు ఈ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్, సైన్స్ క్విజ్ కాంపిటేషన్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న సైన్సు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రధానాచార్యులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులకు సైన్స్ తల్లి వంటిదని, ప్రతి ఒక్కరు కూడా పరిశోధన సామర్థ్యాన్ని, సృజనాత్మకతని కలిగి ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురలీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, సైన్స్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## నెమలి జాతర సందర్భంగా ప్రత్యేక బస్సులు




వైరా నేటి శుభోదయ: నెమలి శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం (జాతర )సందర్భంగా మార్చి 2వ తేదీన వైరా బస్టాండ్ నుండి గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణానికి (నెమలి జాతరకు) ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు2వతేదీ(సోమవారం )తెల్లవారుజామున ఉదయం 5:00 గంటల నుండి వైరా బస్టాండ్ నుంచి ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని. అదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కూడా నెమలి నుంచి వైరాకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని వైరా మరియు పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వైరా నుండి నెమలి చార్జీవివరములూపెద్దలకు:60/-పిల్లలకు :30/-తెలంగాణ ఆధార్ కార్డు కలిగి ఉన్న మహిళలకు ఫ్రీ బస్సౌకర్యంకలదు.భక్తులురద్దీనిఅనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహణ




సంగారెడ్డి, ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం (టీఎన్జీవోస్) సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా సంఘం ప్రతినిధులతో పాటు తాలూకా అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశంలో ప్రధానంగా సభ్యత్వ నమోదు (మెంబర్షిప్) కార్యక్రమాన్ని వేగవంతం చేయడం పై విస్తృతంగా చర్చించారు. ప్రతి తాలూకా స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, మరింత మంది ఉద్యోగులను సంఘంలో చేర్చేలా చర్యలు చేపట్టాలని అధ్యక్షులు సూచించారు.అలాగే రాబోయే మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణపై చర్చించారు. జిల్లా, తాలూకా స్థాయిలలో సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించి, సంఘ ఐక్యతను చాటేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా మొహమ్మద్ జావిద్ అలీ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని, సంఘం ప్రతిష్టను మరింత పెంపొందించే దిశగా అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యదర్శి వేల్పూరు రవి మాట్లాడుతూ సంఘ ఐక్యతే ప్రధాన బలం అని, అందరూ కలిసి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, భాస్కర్, ప్రమోద్, కృష్ణ, సుధామని, సుధారాణి, లక్ష్మి, కృష్ణ, షకీల్, సంపత్, ఆంజనేయులు, వెంకటేశం, యాదవ రెడ్డి, వెంకట్, మోబిన్, నరేందర్ గౌడ్, మిస్కిన్, నాగమణి, యోగేష్, నర్సింలు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు

## జగన్నాథ పూర్ లో పౌర హక్కులపై అవగాహన


### చట్టాలపై ప్రతి పౌరునికి అవగాహన కలిగి ఉండాలి



నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మండల పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో పౌర హక్కుల అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ మాధవరెడ్డి, ఏఎస్ఐ మొగులయ్య మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు ప్రతి భారతీయుడికి రక్షణ కవచాలని పేర్కొన్నారు. హక్కులపై అవగాహన కలిగి ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుముల తుకారాం, గ్రామస్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మనుషులంతా సమానమే

### మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి




గజ్వేల్ నియోజకవర్గం 28 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : జగదేవపూర్ మండలంలోని చాట్లపల్లి గ్రామంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాహెద్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి హెడ్ కానిస్టేబుల్ జనార్దన్, మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫాహెద్, మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలను చిన్నచూపు చూడటం, కుల వివక్షత ప్రదర్శించడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. గ్రామంలో ఉన్న ప్రతి వ్యక్తి సమాన హక్కులతో జీవించాలని వారు కోరారు. ఎస్సీ, ఎస్టీలపై వివక్ష చూపినట్లయితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు నమోదు అవుతాయని తెలిపారు. భారత రాజ్యాంగం స్పష్టంగా అందరూ సమానమేనని పేర్కొంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారి బాలింగం, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, కానిస్టేబుళ్లు లింగం, బాలకృష్ణ, గ్రామ పెద్దలు బరిగే చంద్రయ్య, రామయ్య, దాసరి బాలయ్య, భీరయ్య, కనకయ్య, పర్వతాలు, పోచయ్య, కారోబార్ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం...

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు**

**గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు**

**ప్రజలకు సాంకేతికత చేరువ చేయడం ద్వారా ట్రిలియన్ డాలర్ ఎకనామి గా తెలంగాణ ఎదుగుతుంది**

**మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**




మంథని, ఫిబ్రవరి-28 నేటి శుభోదయ: నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని బస్ డిపో ఎదురుగా టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 కార్యక్రమంలో పాల్గొన్నారు.




**ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.....**

డ్రీమ్, రైస్, స్టార్ట్ నినాదంతో ఇన్నోవేషన్ ఎక్స్ పో 2026 ను మంథని లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మంథని లో ఉన్న టీ- వర్క్స్ యూనిట్ బృందం కలెక్టర్ సహాకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటిస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణ పట్ల ఆసక్తి పెంపొందించే దిశగా కృషి చేశారని అన్నారు.నూతన ఆవిష్కరణలు పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుందని అన్నారు. టైర్ 2, టైర్ 3 , రూరల్ ప్రాంతాలకు కూడా ఐటీ, ఏఐ ఆధారిత రంగాలు విస్తరించడం వల్ల 2034 నాటికి తెలంగాణ ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫీడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి అనేక ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ పని చేస్తుందని ని అన్నారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....**

టీ-వర్క్స్ యూనిట్ ను 7 నెలల క్రితం మంథని లో ప్రారంభించామని, ఇక్కడ పిల్లలు అనేక నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు ఉత్సాహంగా ముందుకు వచ్చారని తెలిపారు. జిల్లాలో ముందస్తుగా 20 ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. ఆధారిత బోధన, కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించిన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మంథని లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏ.ఐ. వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంతో రాబోయే విద్యా సంవత్సరం నుంచి జిల్లా వ్యాప్తంగా



ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఏ.ఐ. బోధకం జరిగేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఇన్నోవేషన్ ప్రోత్సహించే దిశగా ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక వేత్తలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉన్న రోజు వారి సమస్యల పరిష్కారానికి మన ఆవిష్కరణలు ఉపయోగపడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సి.ఈ.ఓ.జోగేందర్ , మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్ ఆరిపోద్దిన్, మున్సిపల్ కమిషనర్ మనోహార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి నాగారం హైస్కూల్లో 'సైన్స్ డే' వేడుకలు వెంకటయ్య గౌడ్

### విద్యార్థుల ప్రయోగాల ప్రదర్శన అమోఘం వెంకటయ్య గౌడ్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 28:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ..?స్థానిక మాగ్నెట్ పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విజ్ఞాన శాస్త్రం పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ 'సైన్స్ ఎగ్జిబిషన్' సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి రూపొందించిన వివిధ రకాల సైన్స్ మోడల్స్ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



**విద్యార్థుల ప్రతిభ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్**

"నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, వినూత్న ఆలోచనలను వెలికితీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మాగ్నెట్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అమోఘం," అని కొనియాడారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్‌పై విద్యార్థులు పట్టు సాధించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ?పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య గౌడ్.. మాట్లాడుతూ.. విద్యార్థులు ఎవరి సహాయం లేకుండా స్వతహాగా రకరకాల సైన్స్ నమూనాలను తయారు చేసి ప్రదర్శించడం వారి ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తుందన్నారు. సౌరశక్తి, పర్యావరణ పరిరక్షణ, రోబోటిక్స్, వ్యర్థాల నిర్వహణ, డార్క్ రూమ్ వంటి అంశాలపై విద్యార్థులు చేసిన ఎక్స్పరిమెంట్లు, వాటిని




సందర్శకులకు వారు వివరించిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచిందని ఆయన వివరించారు.

**తల్లిదండ్రుల హర్షం**

ప్రతి ఏటా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం మాగ్నెట్ పాఠశాల ఇలాంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టడంలో ఎప్పుడూ ముందుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు.

## కచ్చితత్వంతో కూడిన కంటి చూపుతో - రోడ్డు ప్రమాదాలకు చెక్

**"అరైవ్ అలైవ్ - 2026" రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు, కళ్లద్దాల పంపిణీ - జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**



సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 28 నేటి శుభోదయ ప్రతినిధి: "అరైవ్ అలైవ్ -- 2026" రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గత వారం రోజులుగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణపై చైతన్యం కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఇందులో భాగంగా బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు నిర్వహించగా, కంటి చూపులో లోపాలు ఉన్న 140 మంది డ్రైవర్లకు ఈ రోజు (28.02.2026) జిల్లా పోలీసు కార్యాలయంలో సంగారెడ్డి సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్పీ గారి చేతులమీదుగా కళ్లద్దాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, కచ్చితమైన కంటి చూపు ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితుల్లోనైనా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనాలను పరిమిత వేగంతో నడపాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ అంటే ఎదుటి వాహనదారుల నుంచి ప్రమాదం ఎదురైన సందర్భంలో ఎలా స్పందించాలో అవగాహన కలిగి, నిర్దిష్ట లేన్‌లో, నియంత్రిత వేగంతో వాహనం నడపడం అని వివరించారు. డ్రైవర్లు తమ వాహనాల స్థితిని తరచూ తనిఖీ చేసుకోవాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోవడం వల్ల ప్రమాదాలకు దారితీయవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ రెడ్డి, రాము నాయుడు, సుమన్ కుమార్, ఎస్ఐలు రాజేష్ నాయక్, సోమేశ్వరి తదితర సబ్-డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలపై ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**జల్ పల్లి గ్రామంలో నిషేధిత జాబితా లో ఉన్న ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలపై బాలాపూర్ మండల్ ఎమ్మార్వో కి ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం**





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 28:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ జల్ పల్లి డివిజన్ 65 జిహెచ్ఎంసి లో ఎలాంటి అనుమతులు లేకుండా సర్వేనెంబర్ 62 64 65 66 సర్వే నెంబర్లలో నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాలు చేస్తున్న తుమ్మల పృథ్వీరాజ్ తన అనుచరులతో కలిసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాడు అని జల్ పల్లి డివిజన్ 65 ఎంఆర్పిఎస్ నాయకులు బాలాపూర్ మండల్ ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో ఇంద్ర దేవి వెంటనే అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెంటనే వాటిని తొలగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు యాంజాల దేవేందర్ జిహెచ్ఎంసి డివిజన్ 65 ఇంచార్జ్ యంజల శివకుమార్ మండల్ సీనియర్ నాయకులు ఆదిల్లా అమ్రిష్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గృహప్రవేశం...

### ముఖ్య అతిథిగా డాక్టర్ తీగల అనిత రెడ్డి.



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 28:): మహేశ్వరం మండలం పరిధిలోని నల్లచెరువు తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ తీగల అనిత రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,పేదలకు గృహ వసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో సంక్షేమ పథకాలు చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవుల యాదయ్య, గుల్లూరి రాజు, చిన్న తుప్పర సర్పంచ్, కాట్రావత్ పంత్య నాయక్ (కాంటెస్ట్ సర్పంచ్),కాట్రావత్ అర్చాన్ శాంతి నాయక్ (ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఒ 6వ వార్డు సభ్యులు),పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్,నేనవత్ శ్రీను,విట్టల్ నరసింహ నాయక్,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ శ్రేణులు,ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు మరియు స్థానికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
ఆదివారం - 01 - మార్చి - 2026

## కందుకూర్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు

### -విద్యార్థులకు పోలీస్ ఇన్స్పెక్టర్ సందేశం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 28:): విజిబుల్ మరియు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా కందుకూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ను కందుకూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.సీతారాం సందర్శించారు.జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఇన్స్పెక్టర్,విజ్ఞానం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. శాస్త్రీయ ఆలోచన విధానం పెంపొందితే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని,విద్యార్థులు ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుకొని కొత్త ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని సూచించారు. అలాగే,సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మంచి పౌరులుగా ఎదగాలని,పోలీస్ శాఖ ఎల్లప్పుడూ విద్యార్థుల అభివృద్ధి మరియు భద్రతకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రైస్తవ మైనారిటీ సంక్షేమానికి కోటి 95 లక్షలు మంజూరు



మంథని, ఫిబ్రవరి -28, ఇంద్రప్రభ దినపత్రిక : మంథని నియోజకవర్గంలోని క్రైస్తవ సంఘాలకు మరియు పాస్టర్లకు సంబంధించిన పలు సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం మాట ఇచ్చి నెరవేర్చిన మంత్రి శ్రీధర్ బాబు . మంథని నియోజకవర్గంలోని క్రైస్తవ మైనారిటీలకు కోటి 95 లక్షలు మంజూరు చేసిన క్రమంలో క్రైస్తవ సంఘాలు రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఎఫ్ అధ్యక్షులు ఐ డేవిడ్ గౌరవ అధ్యక్షులు ఎలీషా ఉపాధ్యక్షులు జయరాజ్ సెక్రెటరీ కన్నూరి అశోక్ కోశాధికారి దైవ కృపాకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుదర్శన్ జోసెఫ్ మరియు మంథని నవీన్ కుమార్ పాస్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్వాక్రా భవనం భూమి పూజ...

### నల్లవెల్లి గ్రామ సర్పంచ్ సభావత్ కిషన్ నాయక్.

### ఉప సర్పంచ్ కాసాని రవి గౌడ్.


### నల్లవెల్లి గ్రామ పంచాయతీ 8 వార్డులో మహిళా సంఘం.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 28: యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామ సర్పంచ్ సబావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, నల్లవెల్లి గ్రామ అభివృద్ధి దేంగా పనిచేస్తామని డ్వాక్రా సంఘం భవన నిర్మాణం పది లక్షల రూపాయలతో భూమి పూజ చేయడం అనేది జరిగింది నల్లవెల్లి గ్రామంలో డ్వాక్రా మహిళలకు మరింత సౌలభ్యంగా ఎక్కువ స్వలాభం చేకూరే విధంగా ఈ భవనం ఉంటుందని తెలిపారు. ఉప సర్పంచ్ కాసాని రవి గౌడ్ మాట్లాడుతూ, మహిళా శక్తిని మరింత ముందుకు తీసుకుపోయే విధంగా ఈ డ్వాక్రా భవనం మరింత ఉపయోగపడుతుందని మహిళలు మరింత శక్తివంతంగా ఎదగాలని మహిళలతోనే గ్రామ అభివృద్ధి మరింత ముందుకు పోతుందని ఆయన అన్నారు. వార్డు సభ్యులు గునిగంటి లావణ్య ముచ్చర్ల లక్ష్మమ్మ శిరమోని శేఖర్ గారెల శివాని కానమోని జంగయ్య పెరుమాండ్ల వెంకటేష్ జిల్లా యాదమ్మ మెరావత్ రాజు మేడిపల్లి వినోద్ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఏపీఎం సిసి వివో ఏలు సురేష్ చంద్రకళ మహిళా సంఘంలా సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా పుణ్య కార్యం

### ఎక్సైజ్ సూపరింటెండెంట్ భీమిరెడ్డి అనురాధ ముకుంద రెడ్డి



శామీర్ పేట్, ఫిబ్రవరి 28,(నేటి శుభోదయ): అన్నదానం మహా పుణ్య కార్యమణి మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ భీమిరెడ్డి అనురాధ ముకుంద రెడ్డి అన్నారు.శనివారం ఉద్దెమర్రి పరిధిలో ని పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో భీమిరెడ్డి అనురాధ ముకుంద రెడ్డి దంపతులు వారి కుమార్తె గౌతమి ప్రియా జన్మదినం సందర్భంగా శనివారం స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. దాతలను ఆలయ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరీ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మరియు నాయకులు పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి,నల్ల ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్ కుమార్,వెంకటగిరి ప్రసాద్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## పురణిపెట్ గ్రామంలో కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 28.: భీంగల్ మండలం పురనిపెట్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ చొరవతో మంజూరైన, కళ్యాణ లక్ష్మి చెక్కులను, లబ్ధిదారులు ఎల్లోల సాయమ్మకి, పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను మంజూరుకు కృషి చేసిన ముత్యాల సునీల్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర సుమలతదేవేందర్ గౌడ్, వార్డ్ సభ్యులు దైడి సురేష్ సాయికుమార్, తోట హరీష్, మాజీ సర్పంచ్ తోట శంకర్, కలిమ్, సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం కోసం చల్లటి నీటి కుండల పంపిణీ





కేశంపేట, నేటి శుభోదయ: వేసవి కాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం కోసం సర్పంచ్ వేణుగోపాల్ చారి చల్లటి నీటి మట్టి కుండాలను అందజేశారు. పాఠశాల వేళల్లో మరియు మధ్యాహ్న భోజనం సమయంలో విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమం గ్రామ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ షకీల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు సయ్యద్ సలీమ్, సాయిరాం, యువకులు శ్రీకాంత్, రాజు, శివకుమార్, శేఖర్ పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ చర్యను అభినందించారు.

# పీఎం శ్రీ పాఠశాలలను పరిశీలించిన సెంట్రల్ నోడల్ అబ్జర్వర్

### కలెక్టరేట్ లో ప్రధానోపాధ్యాయులతో సమీక్ష






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 28 నేటి శుభోదయ : జిల్లాలో పీఎం శ్రీ నిధులు మంజూరైన పాఠశాలలను సెంట్రల్ నోడల్ అబ్జర్వర్ దేవేంద్ర కుమార్ రాయ్(జాయింట్ సెక్రెటరీ,డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పీఎం శ్రీ నిధులతో కంజర,నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయం పాఠశాలలలో చేపడుతున్న పనులను,జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ నేపధ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పీఎం శ్రీ నిధులు మంజూరు చేసిన 40 పాఠశాలలకు చెందినా ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు.పీఎం శ్రీ పాఠశాలలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.సెంట్రల్ నోడల్ అబ్జర్వర్ దేవేంద్ర కుమార్ మాట్లాడుతూ..పీఎం శ్రీ కార్యక్రమాల అమలు పట్ల పాఠశాలల్లో ఉపాధ్యాయులు శ్రద్ధ కనబరుస్తున్నారని అభినందించారు.విద్యార్థులు కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ప్రగతిని కనబరుస్తున్నారని,ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తన పరిశీలనలో గమనించినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో పరిశుభ్రత,కిచెన్ గార్డెన్ల నిర్వహణ ఎంతో బాగుందని సంతృప్తి వెలిబుచ్చారు.కార్యక్రమాలను ఉపాధ్యాయులు అందరూ వారి వారి సామర్థ్యాలు ఇష్టాలకు అనుగుణంగా బాధ్యతలు తీసుకొని సమన్వయంతో పని చేసినట్లయితే అద్భుతమైన ఫలితాలు సాధించబడతాయని సూచించారు.పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాల అమలు కోసం సమయం ఇచ్చినట్లయితే సరైన విధంగా ప్లాన్ చేసుకొని ఇంకా మంచి ఫలితాలు సాధించగలుగుతామని హెడ్ మాస్టర్ లు అభిప్రాయాలను వెలిబుచ్చారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....సెంట్రల్ అబ్జర్వర్ పాఠశాలలలో కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి అభినందించడం సంతోషంగా ఉందని,ఈ స్ఫూర్తిని కొనసాగించడానికి జిల్లా విద్యాశాఖకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తామని అన్నారు.గత ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల హెచ్.ఎంలను ఈ సందర్భంగా అభినందించారు.పీఎం శ్రీ పాఠశాలల హెచ్.ఎంలు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి వల్ల విద్యార్థులు నుండి బాసర ట్రిపుల్ ఐ.టీ,ఇతర ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ప్రవేశాలు సాధిస్తున్నారని అన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని,పీఎం శ్రీ నిధులను పూర్తి



స్థాయిలోవినియోగిస్తూ బడులలో సదుపాయాలను పెంపొందించాలని సూచించారు.సమీక్ష సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ఆర్.జే.డీ విజయలక్ష్మి బాయి,రాష్ట్ర అకాడమిక్ మానిటింగ్ ఆఫీసర్ శ్రీనాథ్,ఏ.డి నాగజ్యోతి,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో అయిన తప్పులను సరిచేస్తున్నాం

### పట్టా భూములు 22 ఏ జాబితాలో చూపితే సరిచేస్తాం

### ప్రభుత్వ భూములను నాడు లే- అవుట్లు చేసి అమ్మారు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 28:): ప్రజాపాలనలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. మహేశ్వరం, కందుకూరు మండలాలు సహా కోర్ ( ఓ ఆర్ ఆర్ - కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)లో పట్టా భూములు సైతం నిషేధిత జాబితాలో చేర్చారని కేఎల్ఆర్ దృష్టికి రైతులు తెచ్చారు. దీనిపై స్పందించిన లక్ష్మారెడ్డి... పట్టా భూముల అన్నదాతలు అధైర్యపడొద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలను సరిచేస్తున్నామని చెప్పారు. నాడు బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్, భూదాన్, కోర్టు పరిధిలో ఉన్న భూములను సైతం ధరణి పేరుతో దోచుకుని లే-అవుట్లు చేసి అమ్ముకున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు. ఈ సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చారు కిచెన్న. (ఐజిఆర్ఎస్) (ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) లో ఉన్న భూములు మాత్రమే 22ఏ చేర్చటం జరిగిందని తెలిపారు. సాంకేతిక ఇబ్బందులతో పట్టా భూములు 22ఏ లో చేరితే రికార్డులను తనిఖీ చేసి వెంటనే సరిచేస్తామని రెవెన్యూశాఖ తెలిపింది. ప్రజాపాలనలో రైతులు, పేదలు, ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అండగా ఉంటామని... అన్యాయం జరగదని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.పట్టా భూములను 22ఏ, నిషేధిత జాబితాలో చేర్చితే మహేశ్వరం, కందుకూరు మండలాల రైతులు మా కార్యాలయంలో సంప్రదించాలని సిబ్బంది కోరారు. కేఎల్ఆర్ ఆదేశాల మేరకు రైతుల ఇబ్బందులను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# పర్యావరణాన్ని కాపాడాలి

### జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం లో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సూచన.



ఏన్కూర్, శుభోదయ:: ఏన్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సైన్స్ సంబంధించిన ముగ్గులు వేసి, భౌతిక రసాయనిక శాస్త్రాలలో ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు కూరాకుల సైదయ్య హాజరై మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సివి రామన్ ను గుర్తు చేసుకుంటున్నామని మన రోజువారి జీవితంలో సైన్స్ ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని, మనం వాడే వస్తువులలో సైన్స్ సంబంధించిన విజ్ఞానం దాగి ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవరావు, శ్రీరామ్మూర్తి, సులోచన, చంద్రప్రకాష్, శంకర్రావు, పుల్లయ్య, వర్జినియా, కస్తూరి, విజయలక్ష్మి, హతి రాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మంగోల్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి రూ. 30 లక్షలు కేటాయింపు

### మంగోల్ గ్రామ సర్పంచ్ కర్ణాకర్





గజ్వేల్ నియోజకవర్గం 28 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : మంగోల్ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం మరియు స్థానిక యంత్రాంగం కృషి చేస్తోందని గ్రామ సర్పంచ్ కర్ణాకర్ తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం మొత్తం 30 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండటానికి, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడానికి 20 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంది. ఉపాధి హామీ పథకం (టీ=+టా) కింద 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీ గోడను నిర్మించనున్నారు. దీనివల్ల విద్యార్థులకు రక్షణతో పాటు పాఠశాల ఆవరణ సురక్షితంగా ఉంటుంది. ఈ సందర్భంగా సర్పంచ్ కర్ణాకర్ మాట్లాడుతూ, గ్రామస్తుల చిరకాల కోరిక మేరకు ఈ నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేస్తామని, గ్రామ ప్రజలు అభివృద్ధి పనులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వనంవారి కృష్ణాపురం గ్రామానికే గర్వకారణం

# ఏటుకూరి మునేశ్వరావు : వక్తలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆర్.ఎం.పీ డాక్టర్‌గా ప్రజలకు అపార సేవలందించిన మహనీయుడు ఏటుకూరి మునేశ్వరావు అని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆయన పెద్ద కర్మ శనివారం జరిగింది .గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అహర్నిశలు కష్టపడి, సేవాభావం, మానవత్వం, నిబద్ధతతో పనిచేసిన మహోన్నత వ్యక్తిని కోల్పోవడం గ్రామ ప్రజలకు తీరని లోటును శ్లాఘించారు. ఆయన అందించిన వైద్య సేవలు,చేసిన సహాయాలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసాయి. గ్రామానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ,ఆయన ఆత్మ శాంతి కోసం ఫ్రీజర్‌ను(శవపేటిక) గ్రామ ప్రజలకు విరాళంగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుమార్తె సరిత భావోద్వేగంగా మాట్లాడుతూ "మా నాన్నగారైన మునేశ్వరావు ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచించే మహోన్నత వ్యక్తి అని, ఎల్ఐసి క్లబ్ సభ్యుడిగా అనేకమందికి ఉపాధి కల్పించారు అన్నారు. ఆయన లేని లోటు గ్రామంలో స్పష్టంగా కనిపిస్తుందని గ్రామానికి ఎన్నో సేవలు చేశారని అన్నారు. మా నాన్న ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకురాలు నీరుకొండ ఉషారాణి,తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు.



## పుట్టపర్తి శివలింగం నుంచి బడే నాయక్ తండా వరకు

## రూ.1కోటి 20 లక్షలతో సి సి రోడ్డు మంజూరు




పుట్టపర్తి, నేటి శుభోదయ ::: బీడుపల్లి ,బడే నాయక్ తండా గ్రామస్థుల కోరిక మేరకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ నిధులతో రూ.1కోటి 20 లక్షల తో సీసీ రోడ్డు మంజూరైంది. పుట్టపర్తి నుంచి కొత్తచెరువు కు వెళ్ళే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో ఉన్న శివలింగం నుంచి బడే నాయక్ తండా వద్ద ఉన్న జాతీయ రహదారి వరకు రూ.1కోటి 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వెనుక వైపు శివలింగం ప్రక్కన నుంచి బడే నాయక్ తండా జాతీయ రహదారి వరకు మంజూరైన లింకు రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఈ రోడ్డు విస్తరణ పనులు త్వరలో నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు పొలాలు ఉన్న స్థానిక రైతులతో ప్రత్యేకంగా మాట్లాడి విస్తరణ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ విషయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా ఒక అడుగు ముందుకు వేసి 65 సెంట్లు స్వంత భూమినీ ఈ రహదారికి వదిలేశారు. ఈ రోడ్డు పూర్తి అయితే ఈ చుట్టూ ప్రక్కల ఉన్న బీడు పల్లి, బడే నాయక్ తండా రైతు పొలాలకు వెళ్లేందుకు మరియు పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి,పుట్టపర్తికి జిల్లా కేంద్రానికి , కొత్తచెరువు వెళ్లేందుకు ప్రజలకు ఈ రోడ్డు పూర్తి అయితే ఎంతో సౌకర్యం ఉంటుందని బీడుపల్లి , బడే నాయక్ తండా గ్రామస్తులు పేర్కొన్నారు.



## భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామంలో పరిసర ప్రాంతంలో

## కొన్ని వందల సంవత్సరల క్రితం ఎత్తైన కొండలు గల గుట్ట

## ప్రాంతంలో నరసింహ స్వామి వారి దేవాలయం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి 28. : భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామంలో పరిసర ప్రాంతంలో కొన్ని వందల సంవత్సరల క్రితం ఎత్తైన కొండలు గల గుట్ట ప్రాంతంలో నరసింహ స్వామి వారి దేవాలయం ఉండేదని చరిత్ర అనవయితీగా వస్తున్న వారు చాల వరకు గుట్ట మీదకి దారి లేక గుట్ట పక్కన ఉన్న స్కూల్లో ముచ్కూర్ లక్ష్మి నరసింహ స్వామికి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు ముచ్కూర్ గ్రామం నుండే కాకుండ ఇతర గ్రామల నుండి ఇతర జిల్లాల నుండి పక్క రాష్ట్ర, మహారాష్ట్ర నుండి చాల కుటుంబలు వస్తుంటాయి. తాతలు ముత్తాతల నుండి ఆ మాటను వినుకుంటు వస్తున్న భక్తులు కొందరు ముందుకు వచ్చి కొన్ని సంవత్సరాల క్రితమే పెద్ద గుట్ట మీద తవ్వకాలు ప్రారంభం చేసినారు. కొన్నికొన్ని ఆనవాళ్లు అప్పుడు బయటపడ్డవి. కోనేరు గుహగుడి ఉండేదని చరిత్రకారులు చెబుతున్నవే గత రెండు నెలల నుండి అనేక మంది భక్తులు సమూహంగా ఏర్పడి చందాలు వేసుకొని మరి పెద్దగుట్ట మీద తెలిసిన కొందరు స్వాములను తెప్పించి పనులు ప్రారంభం చేసినారు. రెండు నెలల నుండి తవ్వకాలు చేపట్టినారు. జెసిబి సహాయంతో తాత్కాలికమైన రోడ్డు వేసి గుట్టపైకి అనేక మంది భక్తులు పూజలు చేయడం ప్రారంభించినారు. మరి చాల మంది భక్తులు కొడవలి గొడ్డలి పార పనిముట్లు తీసుకు పోయి తనకు చేతనైనంత పనిచేస్తున్నారు. వారం క్రితం నుండి పనులు ఆగిపోయిన తర్వాత కొందరు భక్తులు ఈరోజు శనివారం కాబట్టి మళ్లీ తవ్వకాలు ప్రారంభించడానికి మహిళ భక్తులు పూజలు చేయడనికి పెద్దగుట్ట మీద ఉన్న గుహ లోపలికి వెళ్లే ప్రయత్నం చేసే క్రమంలో పురాతనమైన లక్ష్మీ నరసింహ స్వామి మొదటి అవతారం వరాహ స్వామి, భూదేవి విగ్రహం ప్రత్యక్షం కావడంతో భక్తులు భక్తిభావంతో పులకరించిపోయి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరల గ్రామదేవుడు బయటకు రావడంతో గ్రామనికి గ్రామ ప్రజలకు మంచి జరుగుతుందని గ్రామప్రజలు భావిస్తున్నారు. దాతల సహకారంతో మరియు అందరి సహకారం తీసుకొని ముచ్కూర్ పెద్దగుట్ట మీద దేవాలయ నిర్మాణం చేపట్టి ముచ్కూర్ గ్రామనికే కాకుండా చుట్టు పక్కల గ్రామల ప్రజలు జిల్లా నుండి ఇతర రాష్ట్రాల ప్రజలు దర్శనం చేసుకునే విధంగా గుడి నిర్మాణం చేపడతామని తెలియజేయడం జరిగింది..

## ఘనంగా ఉమా రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని గుట్టపై శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు ఎంపీ డి.కే. అరుణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం స్థానిక భక్తుల అభ్యర్థనను స్వీకరించి, ఆలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణం మరియు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడానికి తనవంతు సహకారం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యువకుడు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కుమార్ గౌడ్, దేవదయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, పోమాలపల్లి సర్పంచ్ భూపాల్ రెడ్డి, దుశ్వంత్ రెడ్డి, అంజయ్య, వంశీకృష్ణ, అశోక్, యాదగిరి, దశరథ్, సందీప్, జగన్మోహన్ రెడ్డి మరియు ఆలయ కంచుకోట కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ అభివృద్ధికి ఎంపీ ఇచ్చిన హామీతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620